


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 25 • పేజీలు : 12 • శుక్రవారం 25 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati



◆ కొత్త రైల్వేలైన్‌తో అమరావతి అనుసంధానం
◆కేంద్రానికి సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు
◆ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త
◆57 కి.మీ.ల మేర కొత్త రైల్వేలైన్ ఏర్పాటు
◆రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం
◆ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా..
◆నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం
◆రాష్ట్రంలోని ప్రాజెక్టులకు 3 నెల్లలో భూ సేకరణ
◆రహదారుల అభివృద్ధికి ప్రత్యేక స్థానం
◆ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారనున్న ఎపి
◆అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ఎపికి పెద్ద బూస్ట్
◆వీలైనంత త్వరగా రైల్వే ప్రాజెక్ట్ పూర్తిచేయాలి
◆వర్చువల్‌గా పాల్గొన్న సిఎం, డిప్యూటి సిఎం



# కొత్త రైల్వేలైన్‌తో అమరావతి అనుసంధానం

"ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమర లింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది"

**అమరావతి,అక్టోబరు 24(ఆంధ్రపత్రిక):** అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ భాజపా అధ్యక్షురాలు పురంధేశ్వరి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త రైల్వేలైన్ ఏర్పాటుతో అమరావతి దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం కానుందన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సహా ఇతర మిగతా 7లో



## ఎపికి కేంద్రం శుభవార్త

◆ 57 కి.మీ.ల మేర కొత్త రైల్వేలైన్ ఏర్పాటు
◆ రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం
◆ ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ రైల్వే ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి
◆ కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

7లో

## సామాన్యులకు శుభవార్త

- పప్పులను తక్కువ ధరలకు అందించడానికి చర్యలు



**న్యూఢిల్లీ,అక్టోబరు 24 :** నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకి సామాన్యులు కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు ఊరట కలిగించే మరొక కీలక నిర్ణయాన్ని ప్రకటించింది.పప్పులపై ఉన్న రాయితీని విస్తరించి భారత మిగతా 7లో

## విమానాలకు బాంబు బెదిరింపులు

- ఒక్కరోజే 70కి పైగా బెదిరింపులు



**న్యూఢిల్లీ,అక్టోబరు 24 :** దేశీయ సంస్థల విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రా వడం కలకలం రేపుతోంది. ఒకవైపు కేంద్రం హెచ్చరికలు చేస్తున్నప్పటికీ..తాజాగా పదుల సంఖ్యలో విమానాలకు ఈ నకిలీ బెదిరింపులు రావడం ఆందో ళన రేకెత్తిస్తోంది. గురువారం ఒ క్కరోజే 70కిపైగా విమానాలకు ఈ పరిస్థితి ఎదురైనట్లు సమాచారం.వాటిలో మిగతా 7లో

## అజిత్ పవార్‌కు సుప్రీంకోర్టులో ఊరట



**ముంబయి,అక్టోబరు 24:** త్వరలో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కు సుప్రీం కోర్టులో ఊరట దక్కింది.ఎన్నికల్లో గడియారం గుర్తును అజిత్ పవార్ వర్గం ఉపయోగించు కోవచ్చని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శరద్ పవార్ వర్గానికి నష్టం వాటిల్లకుండా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించబోమన్న మిగతా 7లో

## ఫోన్లలకు దురంగా ఉంచాలి

◆ విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి
◆ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**హైదరాబాద్,అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు విద్యార్థి దశ నుంచే అలవాటు మిగతా 7లో



# ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం..!

◆ అర్ధరాత్రికి తీరం దాటనున్న దానా తుఫాన్
◆ తీరం వెంబడి బలమైన గాలులు
◆ తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దు
◆ తుఫాన్..ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు
◆ ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం
◆ మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిక

**విశాఖ,అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్.. ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దానా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారిందని వాతా వరణశాఖ అధికారులు అన్నారు. అర్ధరాత్రి నుంచి శుక్రవారం మిగతా 7లో

## ఎపి పాలనా వ్యవహారాల్లో ఏఐ వినియోగం

- ఏఐ టెక్నాలజీ ద్వారా విప్లవాత్మక మార్పులు - ఎపి ఐటీ శాఖ మంత్రి లోకేశ్




**ముంబయి,అక్టోబరు 24:** ఎన్విడి యా సీఈఓ జెన్సన్ హువాంగ్‌తో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ముం బయిలో భేటీ అ య్యారు. ఏపీ పాలనా వ్యవహారాల్లో వేగ వంతమైన, మెరుగైన సేవలకు ఏఐ టెక్నాలజీని వినియోగిం చుకోనున్నట్లు మంత్రి లోకేశ్..జెన్సన్‌కు వివరించారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఏఐ యూనివర్సిటీకి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. అందుకు మిగతా 7లో

## ఎపి హైకోర్టుకు కొత్త జడ్జిల నియామకం..

◆ ముగ్గురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ఆమోదం
◆ కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ట్వీట్...
◆ వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29



**అమరావతి, అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను మిగతా 7లో



## ఉద్యోగులకు అండగా ఉంటాం..

◆ ఉద్యోగ సంఘాల జెఏసితో సిఎం భేటీ
◆ ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం..
◆ పలు అంశాలపై ప్రతినిధులతో సిఎం చర్చ

**హైదరాబాద్,అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ సమా వేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని

## వైఎస్ జగన్ ఆస్తుల వ్యవహారం..





- ఆస్తులపై ప్రేమతో బంధాలు..అనుబంధాలు మార్చారు.. - జగన్ బెయిల్ రద్దుకు కుట్ర ఓ పచ్చి అబద్ధం - షేర్లను ఎప్పుడైనా బదిలీ చేసుకునే అధికారం - జగన్ వ్యవహారంపై మండిపడ్డ వైఎస్ షర్మిల

**అమరావతి,అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధ మని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అనడం శతాబ్దపు పెద్ద జోక్ అని వ్యాఖ్యానించారు. ఆస్తుల వ్యవహారంలో ఆమె.. మిగతా 7లో

## వైసిపి అక్రమాలను ఆపండి



◆ అక్రమంగా ఫుట్ బాల్ అసోసియేషన్‌ను ఆక్రమించుకున్న వైసిపి పెద్దలు
◆ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణ

7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# జీవరాశి

భస్మాసురుడు అనేవాడు అసలు చరిత్రలో ఉన్నాడో,లేడో అనే అంశం అలా ఉంచితే, వాడికి ప్రతినిధిగా మానవాళి సజీవంగా ఉంది.వాడి లక్షణాలను పుణికిపుచ్చుకొని, ప్రపంచాన్ని శాసించాలనుకుంటున్న మనిషి,తన మానసిక ప్రకృతికి తానే భస్మమైపోతున్నాడు.తనతోపాటు తన చుట్టూ ఉన్న ప్రకృతిని,కోట్ల జీవరాశులను భస్మం చేస్తున్నాడు. అందుకే, కంటికి కనిపించని కరోనా వంటి సూక్ష్మజీవులు,మంకీ పాక్స్ వంటివి పుట్టుకొస్తున్నాయి.మనిషి స్థాయి, భవిత ఏంటో తెలియజేస్తున్నాయి.. భూకంపాలు,సునామీలు, బీభత్సమైన తుపానులు,ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ మానవ తప్పిదాలే మూలం.ఈ భూమిపై కోట్లాది జీవరాసులున్నాయి. అందులో మానవజాతి ఒకటి.మిగిలిన జీవులన్నీ తమపని తాము చేసుకుంటూ పోతున్నాయి.తమ బతుకులు తాము బతుకుతున్నాయి.కానీ,మనిషి ఒక్కడే వాటిని కుదురుగా ఉండనివ్వడంలేదు.తన అభివృద్ధి కోసం జీవరాశులను,ప్రకృతిని ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తిరిగి ప్రకృతి కోపానికి తానే బలి అవుతున్నాడు.ఈ సమస్త సృష్టిలో జీవవైవిధ్యమే ఒక అందమైన అమరిక.కోట్ల జీవరాశుల్లోఏ ప్రయోజనం లేనిది ఒక్కటీ ఉండదు. గడ్డిపరక నుంచి గద్ద దాక, తూతువుపిట్ట నుంచి తుమ్మచెట్టుదాకా అన్నీ అవసరమైనవి.ప్రతిదానికి ఇంకోదానితో సంబంధం ఉంది. ఇవ్వన్నీ కలిసి,ఈ జీవవ్యవస్థ నడుస్తోంది.చెరువుల్లో ఉండే కీటకాలను తిని కప్పలు జీవిస్తాయి. ఆ కప్పలను తిని పాములు జీవిస్తాయి.ఆ పాములను తిని గద్దలు జీవిస్తాయి.గద్దలు చచ్చిపోయిన తర్వాత వాటిని క్రిములు తింటాయి.తిని వూరుకోవు.వాటిని భూమిలో కలిపేస్తాయి.అవి మొక్కలకు ఎరువుగా మారుతాయి.అవి మనిషిని,మనిషితో పాటు మిగిలిన జీవవ్యవస్థలను బతికిస్తాయి.ప్రతి జీవికి,ఇంకొక జీవితో ఇంత అవసరం, ఇంత అనుబంధం ఉంది.ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం.ఈ జీవవైవిధ్యంలో ఉన్న సత్యాన్ని, అవసరాన్ని,అనుబంధాన్ని మనిషి మెల్లగా మరిచిపోతూ ఈ బంధాలను తెంచేస్తున్నాడు.ఈ కోట్ల జీవరాశుల్లో ఒక్క ప్రాణి నశించినా,దాని ప్రభావం మిగిలినవాటిపై ఉంటుంది. వీటన్నింటిలో మనిషి జోక్యం ఎక్కువైపోతోంది.వీటి వినాశనానికి కారణమవుతున్నాడు.ప్రస్తుతం, ప్రతి ఏటా సుమారు 10,000 జీవరాశులు అంతరించి పోతున్నాయి.ఏ ఒక్క జీవి అంతరించినా,అది మానవ మనుగడకు ప్రశ్నగా మిగులుతోంది.జీవవైవిధ్యాన్ని క్షిద్రం చేస్తున్న సంధియుగంలో మనం ఉన్నాం. వీటన్నింటికీ కారణం మనిషిలో పెరిగిపోతున్న మితిమీరిన స్వార్ధం.లక్షల సంవత్సరాల మనిషి మనుగడలో జీవనశైలి మారుతూ వస్తోంది.అనాగరికత నుంచి నవీన నాగరికత వైపు మనిషి పయనించాడు. ఆకులు అలములు తింటూ, చెట్టు బెరడ్లు కట్టుకొని, రాళ్ళు కొట్టు కుంటూ, నిప్పును సృష్టించుకుంటూ జీవించిన దశ నుంచి అంతరిక్షంలో అడుగుపెట్టే వరకూ ఎదిగాడు.అంతటితో ఆగడం లేదు. అక్కడ కూడా మేడలు, మిద్దెలు కట్టాలనుకుంటున్నాడు.నేలవిడిచి సాముచేస్తున్నాడు. ఈ క్రమంలో,ఈ పరిణామంలో ఆధునిక జీవనశైలిలోకి వచ్చాడు.పరిశ్రమలు పేరుతో పర్యావరణ కాలుష్యం సృష్టించుకున్నాడు. దీంతో భూగోళం మొత్తం వేడెక్కిపోయింది. ఋతువులు మారిపోతున్నాయి. జీవవైవిధ్యం మొత్తం దెబ్బతింటోంది.మహాజీవ వైవిధ్యాలున్న ప్రాంతాల్లో భారతదేశం ప్రధానమైన దేశం. సుమారు 45వేల వృక్ష జాతులు, 77వేల జంతుజాతులు ఒకప్పుడు ఉండేవి.వీటిల్లో పది శాతం పైగా ప్రమాదంలో పడ్డాయి. అడవులు దాదాపు యాభైశాతం అంతరించి పోయాయి.నీటి వనరులు డెబ్భై శాతం కోల్పోయాం.పచ్చికబైళ్ళు రూపుమాసిపోయాయి.వేట పేరుతో వన్యప్రాణులను చంపేస్తున్నాం. సముద్రతీరాలన్నీ అతలాకుతలం అయిపోయాయి.పిచ్చుకలు, కాకులు,రాబందులు,ఖడ్గమృగాల వంటి అరుదైన జాతుల మనుగడ ప్రమాదంలో ఉంది.ఇవ్వన్నీ జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టులు.ఆరోగ్యానికి పునాదుల్లో ఒకటైన ఆహారం కాలుష్య కాసారమయ్యింది. ప్రకృతివ్యవసాయం నుంచి రసాయానికి వ్యవసాయంలోకి వచ్చాం.ఈ విధానంలో చేస్తున్న ఆహార ఉత్పత్తిలో మనిషికి శక్తి చేరడం లేదు.నిస్సత్తువ, నిస్సారంలోకి వెళ్తున్నాడు. “కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు”, అని శ్రీశ్రీ అన్నట్లు,చిన్న వయస్సులోనే మనిషి వృద్ధుడవుతున్నాడు.రసాయన మందులతో ఉత్పత్తి చేసిన ఆహారం తింటూ, అనారోగ్యం పాలై, తాను కూడా మందులతోనే బతుకు సాగిస్తున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రకృతికి దూరమై, మందులకు దగ్గరయ్యాడు. మొన్న మొన్నటి వరకూ ప్రకృతిహితుడుగా ఉండే భారతీయుడు కూడా ప్రకృతిహతుడుగా మారిపోయాడు. జీవవైవిధ్య సంరక్షణ అంశంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ సదస్సులు జరుగుతూనే ఉన్నాయి.కానీ,ఆచరణలో వేడి పుంజు కోవడం లేదు.పర్యావరణ విధ్వంసం–జీవవైవిధ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్లు చర్చనీయాంశాలుగానే మిగిలిపోతున్నాయి. కాలుష్యం, వాతావరణ మార్పులు, ఆవాసాల నష్టం మొదలైన అంశాలు ఇప్పటికే ముసాయిదా ప్రతిపాదనలో చేర్చారు.మానవజీవన పరిణామ క్రమంలో, ప్రగతి మాటున మహానగరాలు, నగరాలు,పట్టణాలు పూర్తిగా జీవవ్యతిరేక వాతావరణంలోకి వెళ్లిపోయాయి. ఆదివాసులు జీవించే కొండలు,కోనల్లోనే జీవవైవిధ్యం ఇంకా పదిలంగా ఉంది. కనీసం, వాటినైనా పచ్చగా కాపాడుకుందాం. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతీయులు ప్రకృతిని ప్రేమిస్తారు. పూజిస్తారు. ఇంకా, ఇక్కడ జీవవైవిధ్యానికి అనువైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. జీవవైవిధ్య సంరక్షణకు అంతర్జాతీయంగా అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. చట్టాలు చేసుకున్నారు. కానీ,అవి ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం. జీవవైవిధ్యాన్ని మనిషి ఎంత కాపాడుకుంటే? అంత మనుగడ సాగిస్తాడు. లేకపోతే, మిగిలిన జీవుల్లా, వాడూ ఏదో ఒకనాడు అంతరిస్తాడు. అశోకుడు చెట్లు నాటించెను. వృక్షో రక్షతి రక్షితః.. అనే వాక్యాలు కాగితాలకే పరిమితం చెయ్యకుండా, జీవితాలకూ అన్వయించుకుందాం. బతుకుదాం, బతికిద్దాం.

# కంట నీరు తెప్పించే సాక్షాత్
# మాజీ ప్రధాని నిజాయితీ



లాల్‌బహదూర్ శాస్త్రి గారు దేశ ప్రధానమంత్రి అయిన తరువాత కూడా ఆయన కొడుకులు సిటీ బస్సుల్లోనే ప్రయాణించేవారు.కొందరు స్నేహితులు ఈ విషయంగా కొంచెం గేలిచేయడంతో, కారు కొనమని వాళ్ళు తండ్రి(శాస్త్రీగారు) మీద వొత్తిడి చేస్తే ఇష్టంలేకపోయినా, ఆయన అక్కడక్కడ అప్పులు చేసి ఒక ఫియట్‌కారు కొన్నారు. కారు కొనేందుకు చేసిన అప్పు ఇంకా 4600 రూపాయలుండగా శ్రీ శాస్త్రీగారు మరణించారు.ఈ విషయం దినపత్రికల్లో వచ్చిందట.దేశవ్యాప్తంగా శాస్త్రీగారి అభిమానులు, ఆయన భార్య శ్రీమతి లలితా శాస్త్రీగారికి మనీఆర్డర్ చేశారట, రెండు సంవత్సరాలపాటు ఆమె మనిఆర్డర్‌లు అందుకొన్నారట. కానీ ఆమె, డబ్బు పంపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలతో ఉత్తరం వ్రాస్తూ, డబ్బును కూడా వాపసు పంపించేసారట.మరో సందర్భంలో! లాల్‌బహదూర్ శాస్త్రి గారు ప్రధానిగా ఉన్న సమయంలో వారి పెద్దకొడుకు హరికృష్ణశాస్త్రీ అశోక్ లేలాండ్ సంస్థలో ఉద్యోగం చేస్తుండేవారు.ఆ సంస్థవారు హరికృష్ణశాస్త్రీకి సీనియర్ జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. సంతోషించిన హరికృష్ణశాస్త్రీ మరుసటిరోజు, లాల్‌బహదూర్‌శాస్త్రీగారికి ఈ విషయం తెలిపారు.ఒక నిమిషం ఆలోచించి, “హరీ, ఆ సంస్థ, ఆకస్మాత్తుగా నీకెందుకు ప్రమోషన్ ఇచ్చిందో నేను ఊహించగలను. కొన్ని రోజుల తరువాత, ఆ కంపెనీవాళ్ళు ఏదో ఒక సహాయం చేయండని నా దగ్గరకు వస్తారు, నేను వారికాసహాయం చేస్తే దేశ ప్రజలు దానిని ఎలా అర్ధం చేసుకుంటారో నాకు తెలుసు, నీకూ తెలుసు.పాలకుల యొక్క నిజాయితీని ప్రజలు శంకించేలాగా జీవించడానికి నేను వ్యతిరేకం. కాబట్టి నీవు వెంటనే ఆ సంస్థలో నీ ఉద్యోగానికి రాజీనామా చేయి, నేను ప్రధానిగా వున్నంతకాలమూ నీవు ఆ సంస్థలో ఉద్యోగం చేయడానికి వీలు లేదు!” అన్నారట.అటువంటి వ్యక్తిత్వాన్ని నేటి వ్యవస్థలో చూస్తామా ?దేశ ప్రధాని కాకముందు లాల్‌బహదూర్‌శాస్త్రీగారు ఉత్తరప్రదేశ్‌లో అలహాబాద్ మునిసిపల్ ఎన్నికలలో గెలిచారు, దానితో సహజంగా “అలహాబాద్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు” కు కూడా ట్రస్టీఅయ్యారు, అపుడు అక్కడ ‘టాగూర్‌నగర్’ అనే పేరుతో 1/2 ఎకరా భూమిని ప్లాట్లుగా విభజించి వేలానికి పెట్టారు, శాస్త్రీగారు వూళ్ళో లేని సమయంలో, ఆయన అంతరంగిక మిత్రుడొకాయన కమీషనర్‌ను కలిసి ‘శాస్త్రీ’గారికి సొంత ఇల్లులేదు కాబట్టి ట్రస్టు సభ్యులందరూ ఒక్కో ప్లాటు దక్కించుకొనేలాగా ఒప్పించి, తనకు, శాస్త్రీగారికి ఒక్కో ప్లాటు సంపాదించగలిగాడు.ఆ విషయాన్ని శాస్త్రీగారి భార్య లలితా శాస్త్రీగారితో చెపితే “పోనీలెండి, అన్నయ్యగారూ, మీ ప్రయత్నం కారణంగా ఇన్నేళ్ళకు ‘స్వంత ఇల్లు’ అనే మా కల నెరవేరబోతుంది అని సంతోషించారట.రెండురోజుల తరువాత అలహాబాద్ తిరిగొచ్చిన శాస్త్రీగారికి ఈ విషయం తెలిసింది, ఆయన చాలా బాధపడ్డారు.తన ఆంతరంగిక మిత్రుడిని పిలిచి “నాకు ఈ విషయం తెలిసినప్పటినుండి రాత్రిళ్ళు నిద్రపట్టడం లేదు, మనం ప్రజాప్రతినిధులం, ప్రజలముందు నిజాయితీగా నిలవాల్సిన వాళ్ళం, నేను నా ప్లాటును వాపసు ఇచ్చేస్తున్నాను, మీరుకూడా వాపసు ఇచ్చేయండి లేదా రాజీనామాచేసి, సాధారణ పౌరుడిగా వేలంపాటలో పాల్గొని, కావాల్సి వుంటే ప్లాటును దక్కించుకోండి!” అని చెప్పి ప్లాటును ట్రస్టుకే వాపసు ఇచ్చేసారట.జీవితాంతం స్వంత ఇల్లులేకుండానే జీవించారు దేశ ప్రధాని ఐన లాల్‌బహదూర్ శాస్త్రి!??ఇలాంటి వ్యక్తిత్వాలే జాతిని నిర్మిస్తాయి!

సేనాధిపత్యం రమేష్

# మానవతా విలువలకే పట్టం

భారతసమాజంలో మానవతా విలువలకే పట్టం గట్టారు. అందుకే సంఘంలో మనిషికి పెట్టని ఆభరణం పరువు. కనిపించని కలిమి ప్రతిష్ఠ. ఈ రెండూ ఉన్నవారే గౌరవాదరాలు పొందుతారు. ఇవి మనిషికి సంస్కృతి ద్వారానే రావాలి తప్ప ఏ విశ్వవిద్యాలయాల్లోనూ నేర్పేది కాదు. అటువంటి సంస్కృతి భారతీయసంస్కృతి. దీనిని అక్షరాలా ప్రపంచానికి చాటుతున్నవారు మన దేశ ప్రధాని నరేంద్రమోదీ. దానికి ఇటీవల బ్రిక్స్ సదస్సుకు ముందు తరువాత జరిగిన పరిణామాలే ఉదాహరణ. నెలల తరబడి జరుగుతున్న రష్యా ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని విరమింపజేయడానికి మోదీ చేస్తున్న కృషి ప్రపంచం యావత్తూ గమనిస్తోంది. ప్రపంచ దేశాల మధ్య ఒక సుహృద్భావ వాతావరణాన్ని కల్పించి, ఒకరి కోసం అందరం అన్నట్టు భారత్ వ్యవహరిస్తున్న తీరు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ నెల 23న రష్యాలోని కజన్ నగరంలో జరిగిన బ్రిక్స్ దేశాల కూటమి 16వ శిఖరాగ్ర సదస్సులో నరేంద్రమోదీ ప్రసంగంలో పలికిన ప్రతి పదమూ అత్యంత విలువైనదిగా, సూటిగా ఉన్నవి. ఈ సందర్భంగా మోదీ తమ ముగింపు వాక్యాలలో “బ్రిక్స్ అనే సంస్థ విభజించి పాలించేదికాదు, మానవ క్షేమమే లక్ష్యంగా పని చేసేదని ప్రపంచానికి చాటాలి!” అన్నారు. ఈ ఒక్క వాక్యంలో ఎన్నో ప్రశ్నలకు సమాధానం, విమర్శలకు వివరణ దొరుకుతాయి. మాట వలన మనిషికి, మనిషి వలన దేశానికి విలువ పెరుగుతుంది. ప్రవర్తన వల పరువు దక్కుతుంది. అదే ఇప్పుడు జరిగింది.బ్రిక్స్ సమావేశానికి ముందే భారతప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు షి జిన్పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరపడం, పరస్పర గౌరవంతో శాంతియుత సుస్థిర సంబంధాలు కొనసాగించాలని నిర్ణయానికి రావడం ఒక చారిత్రక ఘట్టం. 2019 డిసెంబర్ తరువాత ఇటువంటి సమావేశం జరగలేదు. అలా ముందు మన దేశ సరిహద్దుల్లో ఉన్న సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడం విశేషం. ముఖ్యంగా ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధాన్ని విరమింపచేయడానికి చేస్తున్న కృషిలో భాగంగా, ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్తో రెండోసారి భేటీ కావడం, యుద్ధవిరమణకు తగు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పడం మోదీ మానవతా దృక్పథాన్ని చాటుతున్నది. తద్వారా ప్రపంచంలో శాంతి స్థాపనకు భారతదేశ కృషిని ఇనుమడింపజేస్తున్నది.ఇజ్రాయెల్, ఇరాన్ల మధ్య యుద్ధం, అంతకు ముందునుంచీ సాగుతున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇంకో పక్క చైనా సైన్యాలను మోహరిస్తుందని, మూడో ప్రపంచ యుద్ధము పొంచి ఉందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో, “మా మద్దతు యుద్ధానికి కాదు, దౌత్యానికే” అని చాటుతూ అందరితో చర్చలద్వారా ప్రధాని మోదీ చూపిన చొరవ ప్రపంచంలో భారత్ ప్రతిష్ఠను పెంచింది. ఒక పక్క అమెరికా భారత ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నది. ముఖ్యంగా దేశీయ, అంతర్జాతీయ మీడియాలో తప్పుడు కథనాల ద్వారా భారత్ను చిన్నబుచ్చుతున్నది. ఆందోళనలు సృష్టిస్తూ భారత్లో సమైక్యత లేదని చాటే ప్రయత్నం చేస్తున్నది దానిని ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీయే ధృవీకరిస్తూ ప్రకటనలు గుప్పించడం శోచనీయం. ఒక దేశ ప్రతిపక్షనాయకుడిగా అలా ప్రవర్తించడంవల్ల పోయేది దేశ పరువు కాదు, తన పరువేనన్న సత్యాన్ని గమనించలేని స్థితికి రాజకీయం ముదిరింది. దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగేలా ఎవరు ఏమన్నా ఏమాత్రం బెరుకు లేకుండా ధీటుగా సమాధానం ఇస్తూ, దేశం, ప్రపంచం తరువాతే రాజకీయం అనేది ప్రధాని మోదీ ఆచరణాత్మకంగా చూపిస్తుండడం గమనించాల్సిన అంశం. ఒక దేశ ప్రధాని దృక్పథమే ఆ దేశ భవిష్యత్తుకు పునాది. ఆ పునాదికి బలమైన స్థంబాలే పరువు, ప్రతిష్ఠ.

నట్టి శ్రీనివాస్‌రావు

# భారత శిక్షా స్మృతి సృష్టి కర్త మెకాలే



లార్డ్ మెకాలే ...ఈ పేరు వినగానే వెంటనే స్ఫురణకు వచ్చేది భారత దేశంలో ఆంగ్ల విద్యకు పునాది వేసిన వ్యక్తి. కానీ చాలా మందికి తెలియని విషయం... మెకాలే భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ 1860) సృష్టికర్త అని. ఆయన లా కమిషన్ ఛైర్మన్ గా నేటికీ చెక్కుచెదరని మూల రూపం గల ఐ పి సి చిత్తు ప్రతి తయారు చేయబడిందని. 19వ శతాబ్దపు కవి, చరిత్రకారుడు, రాజనీతివేత్త, లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (1800 అక్టోబరు 25 .. 1859 డిసెంబర్ 28) జయంతి సందర్భంగా, ఇండియన్ పీనల్ కోడ్ పూర్వా పరాలను తెలుసుకుందాం. 1830కి ముందు, భారతదేశంలో, ‘ది ఇంగ్లీష్ క్రిమినల్ లా’, అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్లు.. బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అమలు జరిగేది.లార్డ్ మెకాలే, నాటి “ఫ్రెంచి పీనల్ కోడ్”, “లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా” అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, ఇండియన్ పీనల్ కోడ్ ‘చిత్తుప్రతి’ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతి ని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో ‘ఇండియన్ పీనల్ కోడ్’ చిత్తుప్రతి తయారు చేశాడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. లార్డ్ మెకాలే తయారుచేసిన ‘చిత్తుప్రతి’ ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీ లించి, పరీక్షించాడు. అయన సుదీర్ఘ పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన 45వ చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలులోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమా యిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే). మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్సరంలో, అమలులోకి వచ్చింది. నాటినుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యాపరంగా, వైజ్ఞానికంగా, అనేక రంగాలలో,అనేక రకాలుగా జరిగిన సమస్తమైన మార్పుల ప్రాతిపదికగా భారతీయ శిక్షాస్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది.అందుకు గృహహింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణగా తీసుకో వచ్చు. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం చట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షాస్మృతిలో లేవు.పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు “పాకిస్తాన్ పీనల్ కోడ్” (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా “బంగ్లాదేస్ పీనల్ కోడ్” పేరుతో అమలు చేసింది. బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్), మలేసియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా అమలు చేస్తున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలులో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. “రన్‌బీర్ పీనల్ కోడ్” (ఆర్.పి.సి) అని పిలుస్తారు.ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే, 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణించిన క్రమంలో తన కృషి సాకారమై , చట్టమై, అమలు జరగటం చూడనే లేదు. నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయశాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. 162 ఏళ్లల్లో మార్పులు ఎన్ని వచ్చినా, శిక్షాస్మృతి చెక్కు చెద రకుండా ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి అమోఘం. మేధస్సు అద్భుతం.ఆయన కృషి అనితర సాధ్యం.

రామ కిష్టయ్య సంగనభట్ల

# మనశ్శాంతే నిజమైన సంపద

కాలం పరుగులో మనిషి నేర్చుకునే పాఠాలెన్నో సేద తీరే తీరాలెన్నో చేరుకునే గమ్యాలెన్నో సాధించే లక్ష్యాలెన్నో ఎదుర్కొనే అవమానాలెన్నోకూడపెట్టిన ఆస్తులెన్నోకూడ పలికిన పలుకులెన్నోకలిసి నడిచిన బాటలెన్నో మరువలేని మాటలెన్నోజీవిత చక్రంలో దాటే ధశలెన్నోబాల్యంలో ఆడిన ఆటలుయవ్వనంలో ఉరుకులు పరుగులు వృద్ధాప్యంలో నిరాదరణకాగల కార్యంకాలమే తీర్చుతుందిసమయం సందర్భం మనిషిలో నిరాడంబరతను తెస్తుందిలేని ఆస్తుల కోసం పోరాటం విలాసాల కోసం ఆరాటంఅధికారం కోసం అడ్డదారులు హోదా కోసం అహంకారం మానిచిన్న చిన్న విజయాలతోవిలువల అనుభూతులను ఆస్వాదిస్తాం సకారాత్మక ఆలోచనలుసమతుల ఆహారంసహకారం సహనంకంటి నిండ నిద్రనిత్య వ్యాయామంయోగ ధ్యానం ఆరోగ్య సంరక్షణమనస్సార మాట్లాడేస్నేహితులతో గడపడంఉరుకుల పరుగుల యుక్త వయస్సులోయుక్తిగా బతకాలి శాంతి యుత జీవితమే లక్ష్యం కావాలి మనశ్శాంతే మనిషికినిజమైన సంపద.

నేదునూరి కనకయ్య

# తల్లి తండ్రులను గౌరవించాలి

తల్లి తండ్రులకుకంటనీరు పెట్టించిన వారు ఎంత దురదృష్టవంతులో ఆనంద భాష్పాలు తెప్పించిన వారు అంతటి అదృష్టవంతులు.వాళ్ళు ఉన్నంత కాలము మనము ఉంటాము. మనం ఉన్నతం కాలము వాళ్ళు ఉండరు.బిడ్డలు శక్తి సామర్థ్యాలు పొందే కాలంలో తల్లి తండ్రులకు శక్తి సామర్థ్యాలు తగ్గిపోతాయి.బిడ్డలకు ఉన్నతమైన భవితపై ఆశలు చిగురించే సమయంలో తమ భవితపై అంతులేని అనిశ్చితికి లోనయ్యే సమయం వారిది.బిడ్డలకు కొత్త కొత్త ప్రపంచాలు ఏర్పడే కాలంలో బిడ్డలే తమ ప్రపంచంగా మారే కాలం తల్లి తండ్రులది.రేపటి అంతులేని ఆశ బిడ్డలది. రేపటిపై అర్ధంకాని అయోమయం తల్లి తండ్రులది.తమ జీవితాలని పెట్టు బడిగా పెట్టి పిల్లల భవితను తీర్చి దిద్దిన తల్లితండ్రులకు కొంత ప్రేమ మరికొంత ఆసరా ఇంకొంత ధైర్యం కలిగించవలసినది ఆ బిడ్డలే!తమకంటూ ఏమి మిగుల్చుకోని తల్లి తండ్రుల త్యాగాలను గుర్తించకున్నా బాధ పడని తల్లితండ్రులు ఏవోవో కోరికలతో అత్యాశలతో స్థాయికి మించి పిల్లల కోరికలతో నిష్టురంగా మాట్లాడితే కలిగే బాధ వర్ణనాతీతము.జీవితాన్నిచ్చిన తల్లితండ్రులకు రెండు పూటలా తిండితో పాటు రెండు మాటలు ప్రేమతో మాట్లాడితే ఎంత ఆనందిస్తారో ..!ఏ తల్లి తండ్రులు బిడ్డలకు భారంగా మారాలని కోరుకోరు. తమ పనులు తాము చేసుకుంటూ దాటిపోవాలనే ఆశిస్తారు. అలా జరగనప్పుడు వారి ఆఖరి ప్రయాణానికి అంతులేని ప్రేమను పంచి ఆనందంగా ముగించటం బిడ్డల బాధ్యత.ఆ దేవుడు కూడా మెచ్చుకొనేది అటువంటి జీవులనే.

# ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలుచేయాలి

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిల్లి నరసింహారావు డిమాండ్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 24, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన ఉచిత ఇసుక విధానం అమలు గాక, పనుల్లేక బిల్డింగ్ నిర్మాణ కార్మికులు పస్తులు ఉండే దుస్థితి నెలకొందని, దీన్ని నుంచి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు తెలిపారు. కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో గురువారం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) విజయవాడ పశ్చిమ-1 జోన్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లి నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విధంగా ఎక్కడా ఉచిత ఇసుక అందటం లేదని, ట్రాక్టర్ ఇసుకను రూ. 7 వేలు నుండి రూ. 8 వేలకు కొనాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ఉచిత ఇసుక విధానాన్ని పూర్తి సన్నాహాలతో, చిత్తశుద్ధితో సత్వరమే అమలు చేయాలని, ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. 1214 జిఓను రద్దు చేయాలని, సంక్షేమ పథకాలను అమలు చేయించే విధంగా సంక్షేమ బోర్డును పని చేయించాలని కోరారు. జిల్లాలో ఇసుక క్వారీలన్నింటినీ తెరిపించాలని, ఉచితంగా ఇసుక ఇవ్వాలని, మున్నేరు వాగుల్లో ఇసుక తవ్వకాలకు స్థానికులకు అవకాశం ఇవ్వాలని, వరద బాధితులైన బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. సుబ్బారెడ్డి, ఇ.వి. నారాయణ, సూరా శ్రీను, జానీ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా నూతన డీఈవోగా పి వీ జే రామారావు

ఇప్పటికైనా డీఈవో కార్యాలయంలో సమస్యలు పరిష్కారం అయ్యేనా?

స్వాగతం పలుకుతున్న సమస్యలను సామరస్యంగా నూతన డిఈవో ఛేదిస్తారా?

ఫారిన్ సర్వీసులు, డిప్యూటేషన్ల పేరుతో కార్యాలయాలకు అంకితమైన ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలలకు పంపిస్తారా?



**మచిలీపట్నం, అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక) :** కృష్ణాజిల్లా నూతన డిఈఓ గా పి వి జే రామారావును నియమించారు. వీరు ఇప్పటిదాకా నెల్లూరు జిల్లా డీఈవోగా పనిచేస్తున్నారు.కృష్ణా జిల్లా డిఈఓ గా పని చేస్తున్న తాహెరా సుల్తానాను ఏపీ పాఠశాల విద్యాశాఖలో రిపోర్ట్ చేయమని తెలిపారు. వీరికి ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు.నూతన డీఈఓ గా నియమితులైన పివిజే రామారావుకు జిల్లా విద్యాశాఖలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.వారి సమయస్ఫూర్తితో ఆ సమస్యలను ఎలా పరిష్కరిస్తారా?అని ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తోంది. ఇటీవల ఆంధ్ర పత్రికలో ప్రచురించిన క్రీడలా? ఓడీలా? అనే వార్తకు తాహెరా సుల్తానా కృష్ణాజిల్లా నిడుమోలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పి.డి.ని వారి ఓడిని రద్దు చేసి అదే ఉన్నత పాఠశాలకు పంపించడం జరిగింది. కానీ ఫారిన్ సర్వీస్ పేరుతో, డిప్యూటేషన్ ల పేరుతో డి ఈ ఓ కార్యాలయంలో ఏళ్ల తరబడి పాఠశాలలకు వెళ్లకుండా పనిచేస్తున్న ఉపాధ్యాయులను వివిధ శాఖాధికారుల వద్ద పనిచేస్తున్న ఉపాధ్యాయులని తిరిగి పాఠశాలకు పంపించడంలో తాహెరా సుల్తానా విఫలం చెందారు. ఎన్నాళ్ళ నుంచో ఫారిన్ సర్వీసులు డిప్యూటేషన్ల పేర్లతో పాఠశాల మొహమే చూడని ఉపాధ్యాయులను జిల్లాకు నూతనంగా వచ్చిన డీఈవో తిరిగి పాఠశాలలకు పంపిస్తారా? లేక ప్రలోభాలకు లొంగి పాత ఒరవడిలోనే డి ఈ ఓ కార్యాలయాల్లోనే కొనసాగిస్తారా? అని ఉపాధ్యాయ సంఘాలు ఎదురుచూస్తున్నాయి.ఎన్నాళ్ళనుండో పాతుకుపోయిన అనేక సమస్యలను రామారావు సమయస్ఫూర్తితో, చాకచక్యంగా చక్కదిద్ది విద్యాశాఖలో పాలనను గాడిలో పెడతారని, ఉత్తమ జిల్లా విద్యాశాఖ అధికారిగా పేరు తెచ్చుకుంటారని ఉపాధ్యాయులంతా పాఠశాలల్లోనే ఉండేలాగా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం. నూతన డి ఈ ఓ రామారావు డీఈఓ, డి వై ఈ ఓ, ఎస్ ఎస్ ఏ తదితర కార్యాలయాలలో ఏళ్ల తరబడి అంకితమైన ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలలకు పంపిస్తారో, లేక కొనసాగిస్తారో? వేచి చూద్దాం..!

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన అవగాహన సదస్సు



**బంటుమిల్లి అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు వారి సౌజన్యంతో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విషయాల్లో అవగాహన సదస్సు నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జగన్ మోహన రావు సభకు అధ్యక్షత వహించి, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన మెలకువల్ని వివరిం చారు. అంతేకాక ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా ప్రపంచశాంతి కోసం యువత అంతా నడుము కట్టి, ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులంతా సంఘీభావంతో మెలిగి, సోదర భావంతో ముందుకు సాగుతూ, దేశభక్తి కలిగి ఉండాలని హితవుపలికారు. ఈ సద స్సులో వైస్ ప్రిన్సిపాల్ బండి దేవ జయరాజు, ఎన్. ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.జి.బి. ఆనంద కుమార్, ఐ.క్యూ ఏ.సి.కోఆర్డినేటర్ ఆర్. హిమాలినీ దేవి,డాక్టర్ సత్య రాజేష్,సుజాత,జ్యోత్స్న, చలం ప్రసాద్ మొదలైన అధ్యాపకులతోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ ట్రస్ట్‌బోర్డుల్లో నాయీ బ్రాహ్మణుల నియామకం హర్షణీయం

## నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నవరపు బ్రహ్మయ్య



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 24, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో నాయి బ్రాహ్మణ కూడా సభ్యులుగా నియమించనున్నట్టు క్యాబినెట్ సమావేశాలు నిర్ణయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. నాయి బ్రాహ్మణులను గుర్తించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు . అధికారంలోకి వచ్చి వంద రోజులు కూడా గడవకుండానే కేశఖండన శాల లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కనీసం టికెట్ 40 రూపాయలకు పెంచడం , నెలకు కనీసం 20 వేల రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా బీసీల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న అభిమానం తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# బుడమేరు వరదబాధితులందరికీ ప్రభుత్వం సాయం చేయాలి

## సిపిఎం నాయకులు సత్యబాబు డిమాండ్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 24, (ఆంధ్రపత్రిక) :** బుడమేరు వరద వచ్చి 54 రోజులు గడిచినా నేటికీ వరద బాధితులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సహాయం అందలేదని, వారికి న్యాయం చేసేవరకూ వారి తరపున పోరాటం చేస్తామని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయి సత్యబాబు మాట్లాడుతూ వరదలు వచ్చి 54 రోజులు అయినా నేటికీ 40 శాతం మందికి పైగా వరద బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందలేదన్నారు. ప్రతి ఒక్క బాధితుడికి సహాయం అందిస్తామన్న ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోవటం లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే రీ ఎన్యుమరేషన్ చేయాలని, గ్రామసభలు వార్డుల్లో నిర్వహించి పారదర్శకంగా విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశ్చిమంలో వరద సహాయం అందని వారి వివరాలు సేకరించిన పత్రాలను చూపించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ సిపిఎం నాయకత్వంలో ఈనెల 25వ తేదీ భవానీపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టామని, వరద బాధితులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సత్యబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, పశ్చిమ సిటీ సభ్యులు కె. సూరిబాబు పాల్గొన్నారు.

# 18 లోపు సరుకుల పంపిణీ పూర్తి చేయాలి



**పొన్నూరు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** రేషన్ సరుకులు డీలర్లు,ఎం డి యూ ఆపరేటర్లు 18 తేదీ కల్లా వంద శాతం పంపిణీ పూర్తి చేయాలని తహసీల్దార్ మొహమ్మద్ .జియావుల్ హక్ అన్నారు. గురువారం ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు పొన్నూరు పట్టణ, రూరల్ పరిధిలోని చౌక ధరల డిపో డీలర్లు ఎం.డీ.యూ. ఆపరేటర్లతో నిత్యవసర సరుకుల పంపిణీ విషయమై సమావేశం నిర్వహించడం జరిగింది .సమావేశంలో రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ఒకటో తారీకు నుంచి 18 వ తారీకు లోపు పూర్తిస్థాయిలో వంద శాతం పంపిణీ పూర్తి చేయాలన్నారు. అలాగే పంపిణీలో పారదర్శకత వ్యవహరించి నిరుపేద కార్డుదారులకు బియ్యము పామాయిల్, కందిపప్పు ఎటువంటి అవినీతికి పాల్పడకుండా చిత్తశుద్ధితో పంపిణీ చేయాలన్నారు. ఏదైనా సరుకుల పంపిణీ విషయంలో అవినీతి మా దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకొని షాపులు లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. అలాగే ప్రభుత్వం కందిపప్పు, జొన్నలు కూడా ఈ నెల నుండి పంపిణీ చేస్తోందన్నారు. జొన్నలు కూడా ప్రజలు ఎవరైనా జొన్నన్నం తినే వాళ్ళు ఉంటే వారు కొంత బియ్యము కొంత జొన్నలు వారికిచ్చే అలాట్మెంట్లో సరి చూసుకొని డీలర్ల వద్ద నుంచి పొందగలరని తెలియచేశారు.

# బలహీన వర్గాల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాల కే జీ బీ వీ



**చీరాల అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ అనేది భారతదేశంలో బలహీన వర్గాల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ బాలికల మాధ్యమిక పాఠశాల అని చీరాల కే జీ బీ వీ విద్యాలయం ప్రిన్సిపాల్ టీ.వీ.సుజాత అన్నారు.గురువారం ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యాలయాల ప్రారంభానికి కారణం, ఇక్కడ అందిస్తున్న విద్య,సదుపాయాల కల్పన గురించి వివరించారు.బడి బయట ఉన్న పిల్లలు వారి తల్లిదండ్రులు పనుల నిమిత్తం ఎక్కడికి వెళితే అక్కడే వీరు వెళ్లి వారితో కలసి పని చేస్తుంటారు.దీనివలన బాల కార్మిక వ్యవస్థ ఏర్పడుతుంది.దేశ భవిష్యత్తు బాలలు,యువత పైనే ఆధార పడి ఉంటుంది.మరి ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే బాలల భవిష్యత్తుతో పాటు,దేశ భవిష్యత్తు సైతం ఇరకాటంలో పడుతుంది.అలా జరక్కుండా ఉండాలంటే వీరిని గుర్తించి చదువు చెప్పాలనే ఆలోచన లో నుంచి వచ్చిందే కేజీవిబీ విద్యాలయాల అంకురార్పణ.కేంద్ర ప్రభుత్వం 2005 వ సంవత్సములో ఈ విద్యాలయాలను ఏర్పాటు చేసింది.వీటికి కస్తూరి బా గాంధీ బాలికా విద్యాలయ అనే నామకరణం చేసింది.2005 లో ప్రారంభమైన ఈ విద్యాలయాల ఏర్పాటు దేశవ్యాప్తంగా విస్తరించింది.ప్రస్తుతం లక్షల సంఖ్యలో బాలికా విద్యార్థులు కేజిబి వీ విద్యాలయాల్లో చదువుకుంటున్నారు.చీరాల లో 280 సీట్లు సామర్థ్యం ఉంది. ఈ విద్యా సంవత్సరంలో 238 మంది విద్యార్థులు ఇక్కడ చదువు కుంటున్నారు.చీరాల విద్యాలయంలో మైనార్టీ కోట కింద 30 శాతం రిజర్వేషన్ అందిస్తున్నారు.ప్రస్తుతం ఇక్కడ 10 మంది మైనార్టీ వర్గానికి చెందిన పిల్లలు అన్నారు.6 నుంచి 12 వ తరగతి వరకు ఉచిత విద్య,భోజన,వసతి అందిస్తున్నారని ప్రిన్సిపాల్ సుజాత అన్నారు.ఇక్కడ అన్ని రకాల భద్రత ఏర్పాట్లు ఉన్నాయి.ఇంట్లో ఉన్నట్లే ఇక్కడ కూడా అహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఇంటి భోజనం లాగే నాణ్యత,రుచి గల ఆహారం అందిస్తామన్నారు.ప్రతి 15 రోజులకు ఒక సారి మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారు.ఒక ఏ ఎన్ ఎం 24 గంటలు అందుబాటులో ఉంటారు.ఉమ్మడి గుంటూరు ,ప్రకాశం జిల్లాల పిల్లలు ఇక్కడ చదువు కోసం వస్తారు.ఇక్కడ చేరేందుకు ఆన్ లైన్ ద్వారా అప్లై చేసుకోవాలి.వృత్తి విద్య కోర్సులు నేర్పుతారు.కంప్యూటర్,క్రాఫ్ట్,ఐటి ఒకేషనల్ సబ్జెక్టులుగా ఉన్నాయి.మైనార్టీ వర్గాల పిల్లలు ఇక్కడ చేరేందుకు అంతగా సుముఖత చూపడం లేదు.ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నందున నిరభ్యంతరంగా ఇక్కడ పిల్లలను చేర్చాలని అధికారులు కోరుతున్నారు. ఇక్కడ విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు అనేక ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు.అలాగే క్రీడల్లో సైతం రాణిస్తున్నారు.వచ్చే ఏడాది ఇక్కడ చేరేందుకు www.apkgb-vs.in ద్వారా అప్లై చేసుకోవాలని కోరారు.

# పంట బీమా పథకాన్ని రైతుల పేర్లు నమోదు చేయాలి



**బాపట్ల అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** పంటల బీమా పథకానికి రైతుల పేర్ల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పంటల బీమా పథకం అమలు తీరుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ బి రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం రాష్ట్ర రాజధాని నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా తరుపున స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, హాజరయ్యారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ కలెక్టరేట్లోనే సమావేశమయ్యారు. పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ 15వ తేదీ నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ ముగించాలన్నారు. సి ఎస్ సి సెంటరు లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించవచ్చన్నారు. సి సి ఆర్ సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదన్నారు. ప్రచార కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలలో టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించవచ్చన్నారు. మండలం, గ్రామస్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, ఉద్యా నవన శాఖ ఏడి జె జన్నెమ్మ, సిపిఓ శ్రీనివాసరావు, వ్యవసాయ, ఉద్యానవనశాఖఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళను లక్షాధికారి చేయాలి

## ఏపీఎం రాజారావు



**బల్లికురవ / కొరిశపాడు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** గురువారం బల్లికురవ మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు గ్రామ సంఘాల విఓలులు అధ్యక్షు లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం ది. ఈ సమావేశానికి అన్ని గ్రామ సంఘాల సహాయకులు అధ్యక్షులు హాజరు కావడం జరిగింది. సిఐఎఫ్,స్త్రీనిధి,ఉన్నతి,లక్ పతి దిది మిగిలిన అంశాలపై రివ్యూ చేయడం జరిగింది.ముద్ర,నారిశక్తి, పీఎంఈజీపి పీఎం ఎఫ్ఎం ఈ , ఋణాలకు లబ్ధిదారులను త్వరగా గుర్తించి బ్యాంక్ లకు అందచేయాలని,వయోజన విద్య,లోకోస్,ఆడిట్ ల గురించి వివరించడం జరిగింది.స్త్రీనిధి,ఉన్నతి పెండింగ్ ఉన్న గ్రామ సంఘాలు త్వరగా రికవరీ చేయించాలని మరియు మొబైల్ బుక్ కీపింగ్ ప్రతినెల 15వ తేదీ లోపే పూర్తి చేయాలని అన్ని గ్రామ సంఘాలు గ్రామ సంఘ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారావు గారు,స్త్రీనిది మేనేజర్ నాగ శంకర్ గారు, సీసీ పేరయ్య మండల సమాఖ్య అధ్యక్షురాలుకె . రమాదేవి, ఎఫ్ పి ఓ సిబ్బంది,అకౌంటెంట్లు పాల్గొన్నారు.

# ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడుగా రత్నాకర్ నియామకం



**గుంటూరు, అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ గుంటూరు జిల్లా అధ్యక్షునిగా ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు కనపర్తి రత్నాకర్ ఎంపికయ్యారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు ఎస్.హెచ్. ఓ కార్యాలయం లో గురువారం జరిగిన జిల్లా ప్రత్యేక సమావేశం లో గుంటూరు జిల్లా ఫెడరేషన్ నూతన కమిటీ ఎంపిక జరిగింది. సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా లోని ఏడు నియోజక వర్గాల కమిటీలతో పాటు జిల్లా కమిటీని ప్రకటించారు. నూతన కార్యవర్గం లో ప్రధాన కార్యదర్శి గా పట్నాల సాయి కుమార్, ఉపాధ్యక్షులు గా వేముల రాజేష్,గౌరవాధ్యక్షులు గా అజయ్ ఇండియన్, ఏం. శ్రీకాంత్, కార్యనిర్వహణ కార్యదర్శిగా వరదల మహేష్, కోశాధికారిగా కొండవీటి పుల్లారావు,కార్యదర్శులుగా పుట్ట పున్నయ్య, అచ్యుత సాంబశివరావు, అంబటి శ్యామ్ సాగర్, చింత మణి కుమార్, కార్యవర్గ సభ్యులు గా బుర్ర సుధీర్ కుమార్, ఎన్. జె. సామ్యూల్, డీ. కోటేశ్వరరావు, యు. కోటేశ్వరరావు లను ఎంపిక చేసారు. సమావేశం లో పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కొండ బాబు మాట్లాడుతూ ఫెడరేషన్ నూతన నాయకత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. నూతన అధ్యక్షునిగా ఎంపికైన రత్నాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనలో నిరంతరం పోరాడుతామన్నారు. సమావేశంలో గుంటూరు తూర్పు, పశ్చిమ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి, ప్రత్తిపాడు నియోజక వర్గాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా ముమ్మరం చేయాలి



**బాపట్ల అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలకు నీటి సరఫరా చేసే ట్రాక్టర్లను మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి పరిశీలించారు. ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న ఉపయోగంలో లేని ట్రాక్టర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఉపయోగం లో లేని ట్రాక్టర్లకు మరమ్మతులు చేయించి వెంటనే వాడుకలోకి తీసు కురావాలని మునిసిపల్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అనంతరం ట్యాంకర్ల నీటి సరఫరా ట్రిప్ రిజిస్టర్ ను ఆయన తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు.లోతట్టు ప్రాంతాలకు నీటి సరఫరా విషయంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదన్నారు. ఆయన వెంట ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక -1914
గుంటూరు జిల్లాకు విలేకరులు కావలెను
గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, ప్రత్తిపాడు, మంగళగిరి అన్ని నియోజకవర్గ, మండలాలకు విలేకరులు కావలెను
ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
CELL NEMBER : 8639287624, 9849998069
EMAIL : ANDHRAPATRIKADAILY@GMAIL.COM

# ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధిగా మీడియా

**సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరవేయడంలో మీడియా సంధానకర్తగా ప్రధాన భూమిక పోషిస్తోంది తద్వారా ప్రభుత్వానికి -ప్రజలకు మధ్య వారధిగా మీడియా వ్యవహరిస్తోంది: మహమ్మద్ నజీర్ అహ్మద్, గుంటూరు తూర్పు శాసన సభ్యులు.**

**సమతుల్యత కలిగిన వాస్తవ వార్తలకు జర్నలిస్టులు ప్రాధాన్యత ఇవ్వాలి: పత్రికా సమాచార కార్యలయం (ఆంధ్రప్రదేశ్) అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి.పిఐబి ఆధ్వర్యంలో గుంటూరు లో వార్తాలాప్ నిర్వహణ**






**గుంటూరు, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు చేరవేయడం లో మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని, తద్వారా ప్రభుత్వానికి – ప్రజలకు మధ్య వారధిగా మీడియా వ్యవహరిస్తోందని గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు సామాన్యుడి కోసం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు.గుంటూరులో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి), విజయవాడ ఆధ్వర్యంలో గ్రామీణ, జిల్లా పాత్రికేయులకు నిర్వహించిన వార్తాలాప్ మీడియా వర్క్ షాప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని అన్నారు. జిల్లా, గ్రామీణ స్థాయిల్లో పనిచేస్తున్న పాత్రికేయులు ప్రజల్లో సానుకూల దృక్పథం కల్గించే వార్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో లోటుపాట్లు ఏమైనా వుంటే సద్విమర్శలు చేయవచ్చని అన్నారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న శ్రీమతి వెలగపూడి దుర్గాంబ సిద్దార్థ న్యాయ కళాశాల, విజయవాడ, ప్రిన్సిపల్ డాక్టర్ దివాకర్ బాబు మాట్లాడుతూ ఇటీవల సవరించిన క్రిమినల్ చట్టాలు కాలానుగుణంగా మారుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని సవరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాలు సూక్ష్మ నైపుణ్యాలు మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ప్రస్తుత సమాజానికి ఆచరణాత్మక ఉపయోగం కలిగి మన చుట్టూ జరుగుతున్న నేరాలను అరికట్టడంలో దోహదం చేస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజా మరియు సవరించిన చట్టాలను తీసుకురావడం ఒక మంచి పరిణామమని పేర్కొన్నారు. మూడు క్రిమినల్ చట్టాలు... శిక్ష కంటే న్యాయంపై దృష్టి సారిస్తాయని, అన్ని విధాలా సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు కోర్టు నిర్వహణ వ్యవస్థను పటిష్ట పరచడం, 'అందరికీ న్యాయం' వీటి ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. 'హిందూ' ఆంగ్ల దినపత్రిక సీనియర్ కరెస్పాండెంట్ ఎం. సాంబశివరావు మాట్లాడుతూ మీడియాలో సమతుల్యత కలిగిన వాస్తవ వార్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పరిశోధనాత్మక వార్తలు దాదాపుగా కనుమరుగయ్యాయని.. సంచలనాత్మక వార్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమని అభిప్రాయపడ్డారు. సంచలనాలకు ఒక వేధికగా సోషల్ మీడియా మారుతున్న ప్రస్తుత తరుణంలో పాత్రికేయులు మరింత అప్రమత్తత కలిగి తమ బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు. డెవలప్మెంట్ రిపోర్టింగ్ సంబంధిత వార్తలకు ఎక్కువ ప్రాముఖ్యతనివ్వాలని తద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించినట్లవుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సమగ్రంగా వినియోగించుకునే విధంగా, పత్రికలు తమ కథనాలు ద్వారా తెలియపరుస్తాయని అన్నారు.ప్రజలకు ఎంతో అవసరమైన సమాచార హక్కు చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం పై 'జనం' సహాయ సంపాదకులు, కె. వెంకట రమణ వివరణాత్మక విశ్లేషణతో ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అసిస్టెంట్ లీడ్ బ్యాంక్ మేనేజర్, గుంటూరు, కృష్ణా రెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రజా సంక్షేమ పథకాల అమలులో బ్యాంక్ లు గణనీయ పాత్రను పోషిస్తున్నాయని అన్నారు. వార్తలప్-మీడియా వర్క్షాప్ సందర్భంగా తన పరిచయ సందేశంలో, పత్రికా సమాచార కార్యలయం (ఆంధ్రప్రదేశ్ రీజియన్) అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేందర్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు మీడియా ద్వారా పంపిణీ చేయడంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పాత్ర గురించి వివరించారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించేందుకు మరియు నేరాల విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దారని చెప్పారు. ప్రజల కోసం ప్రభుత్వం చేసే ప్రతి పనికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా ప్రజలకు, పత్రికలకు చేరవేసే సమాచార మాధ్యమంగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తన విధులు నిర్వహిస్తోందన్నారు. సంచలనాలకు తావులేకుండా సమాచారాన్ని సూటిగా తెలియజేయడమే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో బాధ్యతగా స్వీకరించిందని, సమాచారం అందించే సమయంలో సొంత అభిప్రాయాలను జోడించడం, మార్పులు చేర్పులు చేయడం తగదని ఆయన జర్నలిస్టులను కోరారు. పాత్రికేయుల వృత్తి నైపుణ్యం పెంపొందించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి శిక్షణా తరగతులను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విజయవాడ కార్యాలయం చేపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. పత్రికా సమాచార కార్యలయం (పి. ఐ. బి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సి. బి. సి.), ఆకాశవాణి, దూరదర్శన్ అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టాటా న్యూ లెండింగ్ మార్కెట్ప్లేస్ 1 లక్ష తక్షణ వ్యక్తిగత రుణాల మైలురాయిని దాటింది

**- నవంబర్ 30 వరకు పండుగ 'లోన్ ఉత్సవ్'ను ప్రారంభించింది, విజయవంతమైన రుణ దరఖాస్తుదారులందరూ 1,000 న్యూకాయిన్‌లను పొందవచ్చు మరియు ప్రతిరోజూ బంగారు నాణెం గెలుచుకోవడానికి అర్హులు**

**-మ్యూచువల్ ఫండ్‌లపై రుణాలు మరియు అనుసరించాల్సిన గృహ రుణాలతో బంగారు రుణాలను చేర్చడానికి ఉత్పత్తి సూట్‌ను విస్తరిస్తుంది**




**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** టాటా డిజిటల్ ఈరోజు టాటా న్యూలో తన లెండింగ్ పార్టనర్‌ల ద్వారా 1 లక్షకు పైగా వ్యక్తిగత రుణాలను పంపిణీ చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని ప్రకటించింది, ఇది కంటే ఎక్కువ. 1,000 కోట్లు. భారతదేశం అంతటా కస్టమర్‌లకు అందుబాటులో ఉండే ఆర్థిక పరిష్కారాలను అందించడంలో ప్లాట్‌ఫారమ్ యొక్క పెరుగుతున్న ప్రజాదరణ మరియు నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతుంది.ఈ విజయాన్ని జరుపుకోవడానికి, టాటా న్యూ తన పండుగ 'లోన్ ఉత్సవ్'ను ప్రారంభించింది, ఇక్కడ విజయవంతమైన లోన్ దరఖాస్తుదారులు 1,000(1 -1 రూపాయి ఆదా) పొందవచ్చు మరియు ప్రతిరోజూ గోల్డ్ కాయిన్‌ను గెలుచుకోవడానికి అర్హత పొందుతారు. టాటా న్యూ ఇప్పుడు తన లోన్ ఆఫర్లను వ్యక్తిగత రుణాలకు మించి విస్తరించింది. ప్లాట్‌ఫారమ్ ఇప్పుడు గోల్డ్ లోన్‌లను కూడా అందిస్తుంది, మ్యూచువల్ ఫండ్స్‌పై రుణాలు మరియు గృహ రుణాలు త్వరలో అనుసరించబడతాయి.టాటా న్యూ యొక్క రుణ సమర్పణలు 10 నిమిషాల కంటే తక్కువ సమయంలో పూర్తి చేయగల పూర్తి డిజిటల్, పేపర్‌లెస్ అప్లికేషన్ ప్రాసెస్ సౌలభ్యంతో కస్టమర్‌లు వారి విభిన్న ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి అనుమతిస్తాయి. రుణదాతలు ఆమోదించిన తర్వాత, రుణ మొత్తం తక్షణమే కస్టమర్ యొక్క బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది, ఇది అత్యవసర ఆర్థిక అవసరాలకు ఆదర్శవంతమైన పరిష్కారం.టాటా న్యూ యొక్క రుణ విపణి %×చీ=%ని అధిగమించి ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. 1,000 కోట్ల మొత్తం రుణాలు పంపిణీ చేశారు. ఈ విజయం మా ఆఫర్‌లపై మా కస్టమర్‌ల విశ్వాసానికి నిదర్శనం మరియు అందుబాటులో ఉండే మరియు అతుకులు లేని ఆర్థిక పరిష్కారాలను అందించడంలో మా తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం" అని టాటా డిజిటల్‌లోని ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ గౌరవ్ హజ్రాతి అన్నారు. "మా ఆర్థిక సేవలను మరింత విస్తరించేందుకు మేము అంకితభావంతో ఉన్నాము. ఆఫర్‌లు మరియు మా కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా సమగ్ర రుణ పోర్ట్‌ఫోలియోను అందించడానికి రుణదాతలతో మా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం."సహకారంపై వ్యాఖ్యానిస్తూ, టాటా క్యాపిటల్ రిటైల్ ఫైనాన్స్, %జూూ%, వివేక్ చోప్రా మాట్లాడుతూ, "టాటా న్యూతో, వ్యక్తులు వారి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి సాధికారత కల్పించే రుణ పరిష్కారాలను అందించడానికి మేము గర్విస్తున్నాము. Tata Neu యొక్క బలమైన ప్లాట్‌ఫారమ్‌తో మా సేవలను ఏకీకృతం చేయడం ద్వారా, మేము మరింత సమర్థవంతమైన మరియు వినియోగదారు-స్నేహపూర్వక అనుభవాన్ని అందించగలుగుతున్నాము. ఈ భాగస్వామ్యం భారతదేశం అంతటా మిలియన్ల మంది కస్టమర్లకు క్రెడిట్ యాక్సెసిబిలిటీ మరియు సౌలభ్యాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది.మనీవ్యూ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సుష్మా అబ్బూరి జోడించారు, "టాటా డిజిటల్‌తో మా భాగస్వామ్యం గురించి మేము సంతోషిస్తున్నాము, ఇది దాని వినూత్న ప్లాట్‌ఫారమ్ ద్వారా వ్యక్తిగతీకరించిన రుణ ఉత్పత్తులను అందించడానికి మాకు వీలు కల్పిస్తుంది. కలిసి, మేము కస్టమర్‌లకు అతుకులు లేని అనుభవాన్ని అందిస్తాము, తద్వారా వారికి సులభతరం చేస్తాము. వారికి అవసరమైన ఆర్థిక పరిష్కారాలను యాక్సెస్ చేయండి."Tata Neuలో టాటా డిజిటల్ యొక్క రుణ విపణి యొక్క బలం దాని విశ్వసనీయ రుణ భాగస్వాములైన టాటా క్యాపిటల్, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్, మనీవ్యూ, క్రెడిట్‌బీ, ఫ్రిఫ్, రింగ్, క్యాష్, ఇండియాగోల్డ్, రూపేక్ మరియు ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌ల విస్తృత నెట్‌వర్క్‌లో ఉంది. ONDC యొక్క రుణ సమర్పణలను ముందుగా స్వీకరించిన వ్యక్తి. ఈ భాగస్వామ్యాలు వినియోగదారులకు విస్తృత శ్రేణి రుణ ఎంపికలను అందిస్తాయి - సురక్షితమైన మరియు అసురక్షిత, పోటీ వడ్డీ రేట్లు మరియు కనిష్ట ప్రాసెసింగ్ రుసుములను కలిగి ఉంటాయి. అదనంగా, టాటా డిజిటల్ తన వినియోగదారుల కోసం మొత్తం విలువ ప్రతిపాదనను మెరుగుపరచడానికి టాటా న్యూపై ఉచిత క్రెడిట్ స్కోర్ నివేదికలను అందిస్తుంది.

# అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ



**కురిచేడు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** కురిచేడు మండలం, దేకనకొండ గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో ఇరు వర్గాలకు చెందినవారు మారణాయుధాలతో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడి హత్యాయత్నం చేసుకున్నారు. ఈ క్రమంలో కురిచేడు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపడం జరిగింది. బెయిల్ పై బయకు వచ్చిన వారికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు సుమారు 51 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గొడవలకు పాల్పడి జిలాల్లోనే మీ ఊరుకి చెడ్డ పేరు తీసుకోని వచ్చారని తనదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్లో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని, ఎవరైనా సరే ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న అల్లర్లకు పాల్పడిన తీవ్ర చర్యలు ఉంటాయని, గ్రామ బహిష్కరణలు, పీడీ యాక్టులు, తదితర చట్టపరమైన చర్యలతో తమ ఇంటికి, పిల్లలకు, గ్రామాలకు జిల్లాకు దూరంగా జీవించవలసి వస్తుందని, వారిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, నిరుద్యోగులు తదుపరి ఉద్యోగాలకు అనార్హులుగా అవుతారని, సమాజంలో గౌరవం కోల్పోతారని వారిని తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అర్థం లేని ఆవేశాలకు లోనై నేరాలకు పాల్పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని, జిల్లాలో ప్రతి ఒక్కరు పల్లెలు/పట్టణాలలో ఎటువంటి దాడులకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, త్రిపురాంతకం సీఐ జి.అస్సన్, కురిచేడు ఎస్సై శివ మరియు సిబ్బంది ఉన్నారు.

### దేశ్ కా ట్రక్ ఉత్సవ్‌ను ప్రారంభించిన

# టాటా మోటార్స్




**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** వాహనాల తయారీలో దిగ్గజంగా పేరుగాంచిన టాటా మోటార్స్ వారు దేశ్ కా ట్రక్ ఉత్సవ్ ను టాటా మోటార్స్ మరియు స్థానిక డీలర్ జాస్పర్ ఇండస్ట్రీస్ సంయుక్తముగా స్టెల్లా కాలేజీ ఇండోర్ స్టేడియమ్ నందు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వై.వీ. ఈశ్వరరావు, కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమోతు రాజా విచ్చేసారు. ఈ సందర్భముగా వారు మాటలాడుచు వినియోగదారుల మన్ననలు పొందుతున్న టాటా హెవీ కమర్షియల్ వాహనాలు రానున్న రోజుల్లో మరింత చేరువుగా వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.. ఈ ఉత్సవ్ లో ఆధునిక, సాంకేతిక తో కలిగిన ట్రక్స్, టిప్పర్లు ప్రదర్శనలో నిలిపారు. ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ఏరియా మేనేజర్ ఎస్. భరణి ధరన్, టెర్రిటరీ సేల్స్ మేనేజర్ ప్రసాద్, స్టేట్ సర్వీస్ హెడ్ ఎల్. రాజేంద్ర ప్రసాద్ మరియు జాస్పర్ ఇండస్ట్రీన్ డైరెక్టర్ పి.వి.నత్యనారాయణరావు, టాటా కంపెనీ ప్రతినిధులు, కస్టమర్లు, వినియోగదారులు, ఫైనాన్షియర్స్, తదితరులు పాల్గొన్నారు.

### అత్యంత కచ్చితత్వంతో

# జాతీయ పశు గణన

**- ఈ నెల 25వ తేదీన ప్రారంభంకానున్న సర్వే**

**- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా**



**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** ఈ నెల 25వ తేదీ శుక్రవారం నుంచి 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని.. అత్యంత కచ్చితత్వంతో గణాంకాల నమోదుకు అధికారులు, సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధిమీనా తెలిపారు. గురువారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. విజయవాడలోని జేసీ క్యాంపు కార్యాలయంలో పశు గణన వాల్‌పోస్టర్లు, నియమావళి పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు గణనకర్తలకు ట్రావెలింగ్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ నాలుగు నెలల పాటు పశుగణన నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 241 మంది పశుగణనకర్తలు, 47 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గణనకర్తను కేటాయించామని, 20 మండలాలు, పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలోని 7,02,900 కుటుంబాలను సర్వేచేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి, యాప్‌లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో పాడిరైతులు గణనకర్తలకు కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా పశు సంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆపనున్నలకు చేయూతే 'ఆసరా' లక్ష్యం




**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** ఆపన్నులకు చేయూతనందించడమే 'ఆసరా' స్వచ్ఛంద సేవా సంస్థ (విశాఖ) లక్ష్యమని ఆ సంస్థ అధ్యక్షుడు గోకేడ సూర్యనారాయణ అన్నారు. స్థానిక సింగ్‌నగర్ సమీపంలోని లండన్ కిడ్స్ పాఠశాలలో గురువారం వరద బాధితుల సహాయ శిబిరం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్యనారాయణ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ్కెనా ప్రకృతి విపత్తులు సంభవించినా ఆసరా సేవా సంస్థ తరపున సహాయ సహకారాలు అందిస్తున్నట్టు చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు విద్య, వైద్యం కోసం పెద్ద మొత్తంలో వెచ్చిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు ఆర్.ఎస్.రావు మాట్లాడుతూ, గత నెలలో బెజవాడలో సంభవించిన వరదల్లో సర్వస్వం కోల్పోయిన బాధితులకు మూడోసారి సహాయం అందజేస్తున్నట్టు చెప్పారు. బాధితుల కోసం తొలుత అక్షయ, రామకృష్ణ మిషన్ సేవా సంస్థలకు లక్షలాది రూపాయలు అందజేసినట్టు చెప్పారు. సంస్థ సభ్యుడు కోండ్రు ఏసు మాట్లాడుతూ... సుమారు లక్ష రూపాయల విలువ చేసే వంట పాత్రలు, నిత్యావసర సరకులు వరద బాధితుల్కెన మున్సిపల్ కార్మికులకు, ఇళ్ల పనివార్లకు అందజేసినట్టు వివరించారు. నిజమైన బాధితుల వెతలు తమ దృష్టికి తీసుకొస్తే సంస్థ తరపున సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మోదుమూడి మురళీకృష్ణ మాట్లాడుతూ... మనుషుల్లో మహాత్ములు కొందరే ఉంటారని, వారెప్పుడూ సాటివారికి సాయం చేయాలనే తపన కలిగి ఉంటారని అన్నారు. ఆసరా సభ్యులు విజయవాడ బాధితులకు సహాయం చేయడం అభినందించదగిన విషయమన్నారు.

# కబడ్డీ అండర్ 14 జిల్లా జట్ల ఎంపిక



**బాపట్ల అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ అండర్ 14 జిల్లా జట్ల ఎంపిక పూర్తి అయిందని బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ షేక్.కరిముల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం బాపట్ల మునిసిపల్ హై స్కూల్లో జరిగిన పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో బాలికలు,బాలల అండర్ 14 జట్టులను ఎంపిక చేయడం జరిగింది.వీరు ఈ నెల 9,10.11 న పిట్టలవా ని పాలెంలో జరిగే రాష్ట్ర స్తాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖా అధికారి కే.నారాయణ రావు,స్కూల్ గేమ్స్ అసిస్టెంట్ సెక్రటరీ ప్రశాంత్ బాబు,ఆల్ ఇండియా కబడ్డీ ప్లేయర్ రాధా కృష్ణ,శ్రీకాంత్ రాజు,వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసరావు,తిరుపతి రావు ,కుటుంబ రావు,మంజులత,రవి రాజు, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి 120 రోజుల పాలన: తెదేపా నేతలు

## గుండ్లకమ్మ నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



**వినుకొండ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో ఏ నమ్మకంతో అఖండ మెజార్టీ అందించారో ఆ నమ్మకాన్ని మరింత పెంచేలా కూటమి పనిచేస్తోందన్నారు మంత్రి గొట్టిపాటి రవికుమార్, తెలుగుదేశం పార్టీ లోక్‌సభాపక్ష నేత ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పెండింగ్ సమస్యలు తీర్చడంతో పాటు కొత్తప్రాజెక్టులపైనా దృష్టి పెట్టి శ్రమిస్తున్నట్లు తెలిపారు. వినుకొండ మండలం గోకనకొండ–నూజండ్ల మండలం పువ్వాడ మధ్య గుండ్లకమ్మ నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి గురువారం వారు ముగ్గురు శంకుస్థాపన చేశారు. రూ.20.15 కోట్లతో చేపట్టనున్న ఈ వంతెన ఏర్పాటుతో నూజండ్ల మండల ప్రజలు వినుకొండ మండలం, పట్టణంతో పాటు బాపట్ల జిల్లాకు, గుంటూరుకు సులువుగా రాకపోకలకు అవకాశం లభిస్తుంది. పువ్వాడ ఎస్సీ కాలనీలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ పథకాన్ని కూడా వారు ప్రారంభించారు. ములకలూరులో సీసీ రహదారులు, మినీ గోకులం నిర్మాణానికి భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుండ్లకమ్మపై వంతెన అవసరాన్ని ఎంపీ లావు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి దగ్గరుండి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 120 రోజులైందని, ఈ క్రమంలో ప్రతిఒక్కరం ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనే పనిచేస్తున్నామన్నారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ఒక్కసంతకంతో 65 లక్షలమందికి పింఛన్లు పెంచారని గుర్తు చేశారు. అలానే 175 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు . లోకేష్ యువగళం పాదయాత్ర చేసినప్పుడు చాలామంది యువకులు కలిసి ఉద్యోగాలు గురించి మాట్లాడారని, అందుకే మెగా డీఎస్సీ ప్రకటించి 16,350 మందికి పరీక్షలు పెట్టి రాబోయే రోజుల్లో టీచర్లుగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. త్వరలో మంత్రి లోకేష్ అమెరికా పర్యటనతో పెద్దఎత్తున కంపెనీలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తర్వాత మాట్లాడిన ఎంపీ లావు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎన్నికల ప్రచారం సమయంలో ఈ ప్రాంతంలో సాగునీటి సమస్య గురించి ముఖ్యంగా చెప్పడం జరిగిందన్నారు. దానికి శాశ్వత పరిష్కారం గోదావరి జలాలు సాగర్ కుడి కాల్వలో కలపడమేనని అన్నారు. సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని కలిసినప్పుడు కూడా నదుల అనుసంధానంపై చర్చ జరిగిందన్నారు. అందుకు నిధులు ఇచ్చేందుకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించిందన్నారు. బొల్లాపల్లి, మాచర్ల ప్రాంతాల తాగు, సాగునీటికి కోసం వరికపూడిశెల ప్రాజెక్టును త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్ పథకాన్ని కూటమి ప్రభుత్వ పరంగానే ముందుకు తీసుకెళ్తున్నామన్నా రు. టెండర్లు కూడా పిలవడం జరిగిందని, వినుకొండ నియోజకవర్గంలో 30%గ్రామాల్లో టెండర్లు పిలిచారన్నారు. ఆయా గ్రామాల్లో పనులకు బిల్లులకు ఇబ్బంది లేకుండా మనసు పెట్టి పనులు చేసి తాగునీరు ఇచ్చేవిధంగా ముందుకు తీసుకెళు తున్నామన్నారు. రోడ్లు, సైడ్ కాల్వలు కావాలని ఎన్నికల సమయంలో ప్రజలంతా కోరారని, దాంట్లో భాగంగానే ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై) కింద హైలెవెల్ వంతెనను మంజూరు చేయించుకోగలిగామని, 24 నెలల్లో పూర్తి చేస్తామని గుత్తేదారు చెబుతున్నారని, వీలైనంత త్వరగా ఇంకా ముందుగానే పూర్తి చేస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. తర్వాత మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం అభివృద్ధికి ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమర్థుడు ఇన్‌ఛార్జి మంత్రిగా రావడం వల్ల ప్రజలకు కచ్చితంగా అభివృద్ధి, సంక్షేమం అందుతుందన్నారు. పల్నాడు ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు గొట్టిపాటి రవికుమార్ సహకరిస్తారన్నారు. గోదావరి–పెన్నా నదుల అనుసంధానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. గత తెదేపా ప్రభుత్వంలో గ్రామాల్లో అనేకమంది అభివృద్ధి పనులు చేశారని, వారికి ఇప్పటివరకూ బిల్లులు రాలేదని, ఈ విషయం ఇన్‌ఛార్జి మంత్రి రవికుమార్ సీఎం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులన్ని ఇప్పించాలని కోరారు. పువ్వాడ ప్రాంతం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని, పొలాలకు నీళ్లు లేవు, ఎత్తిపోతల పథకాలకు నిధులు ఇవ్వాలని అడిగితే సీఎం చంద్రబాబు వెంటనే నూజండ్ల మండలానికి 6 ఎత్తపోతల పథకాలు మంజూరు చేసి రూ.113 కోట్లు ఇచ్చారన్నారు. పువ్వాడలో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రూ.40 కోట్లు మంజూరు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పువ్వాడ ఎత్తిపోతల పథకం నిర్మించి రైతులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పువ్వాడ ఎస్సీ కాలనీ తరహాలోనే భవిష్యత్తులో గ్రామగ్రామాన ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు ప్రజల వద్దకే పాలన మళ్లీ రాబోతోందని, క్యాస్ట్, ఇన్‌కమ్ తదితర సర్టిఫికేట్ల కోసం కోసం ఆఫీస్‌ల చుట్టు తిరాగాల్సిన పనిలేదని లోకేష్ చొరవతో 100 రకాల సేవలు మీ ఫోన్, మీ కంప్యూటర్‌లో క్లిక్‌తో లభిస్తాయన్నారు. వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మరోపక్క జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ బాధ్యత తీసుకుని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతాల్లో ప్రగతి పథంలో ముందుకు నడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మల్లికార్జునరావు, జనసేన ఉమ్మడి జిల్లాల కన్వీనర్ నిశంకర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, బిజెపి నాయకులు యార్లగడ్డ లేనిన్ కుమార్, నూజెండ్ల మండల జడ్పిటిసి జెడ్డా సుబ్బులు రామయ్య, మేడం రమేష్, మండల టిడిపి అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ యాదవ్, డి ఎల్ డి ఏ చైర్మన్ లగడపాటి వెంకటరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్ టిడిపి నాయకులు మాదినేని ఆంజనేయులు,వంకాయలపాటి పేరయ్య,సోమేపల్లి బ్రహ్మయ్య, గంగినేని ఆంజనేయులు, కాకాని వీరాంజనేయులు, కాకాని హరిబాబు, కుంట కోటిరెడ్డి గంగినేని చంద్రశేఖర్,బోట్ల అంజయ్య,బైరపనేని శ్రీనివాసులు, నంబుల గురునాథం, బోప్పుడి గోవిందరాజులు,డి.సీ. కొండలు,కర్నాటీ వెంకటరెడ్డి, మక్కెన రామాంజనేయులు,,యర్రం రెడ్డి అంజిరెడ్డి,వెంకట నరసయ్య,మద్దుల వెంకటేశ్వర్ రెడ్డి,చింత ఆదిరెడ్డి, పలువురు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రబీ సీజన్లో పంటలు వేసిన రైతులకు

# పంటల బీమాపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు.

### రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్




**మచిలీపట్నం అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్రంలో రబి సీజన్ కు పంటలు వేసిన రైతులందరినీ పంటల బీమా పై అవగాహన కలిగించి అందులో నమోదు చేయించేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం ముఖ్య కార్యదర్శి రాష్ట్ర సచివాలయం నుండి రబి 2024–25 పంటల బీమా నమోదుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొన్ని నోటిఫై చేసిన పంటలకు మాత్రమే బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు.పంటల బీమా వలన కలిగే ప్రయోజనాలను, చెల్లించవలసిన ప్రీమియం గురించి రైతులకు వివరించాలన్నారు.ప్రీమియం డబ్బులు వృధా అవుతాయని భావించి కొందరు రైతులు చెల్లించకుండా ఉంటారని అటువంటి వారినందరిని చైతన్య పరచి పంటల బీమా లో నమోదు చేయించాలన్నారు.పంట రుణాలు పొందిన రైతులకు ఎలాగూ బ్యాంకులు బీమా చేయిస్తుంతాయని, 90 శాతం వ్యవసాయం కౌలు రైతులే చేస్తున్నందున కౌలు రైతులు, పంట రుణాలు పొందని వారిపై ప్రత్యేక దృష్టి సారించి పంటల బీమా చేయించాలన్నారు. ప్రత్యేకించి వాతావరణ ఆధారిత ప్రాంతాల్లోని రైతులను పంటల బీమా చేయించుకునేలా కృషి చేయాలన్నారు.బీమా ప్రీమియంకు మించి అదనంగా పైకము రైతుల నుండి వసూలు చేయరాదన్నారు.ప్రాంతాలను బట్టి పంటల బీమా ప్రీమియంలు తేడా ఉంటాయని ఆ విషయం కూడా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.అంతేకాకుండా వంట నష్టం తక్కువగా ఉన్నప్పటికీ పంట దిగుబడి ఎక్కువగా ఉంటే నష్టపరిహారం ఎక్కువ వస్తుంది అనే విషయం రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొంతమంది రైతులు సాంకేతిక పరమైన అంశాలలో అవగాహన లేకపోవడం వలన నష్టపోతుంటారన్నారు.జాతీయ పంటల భీమా పోర్టల్ అనే ఒకే వేదిక ద్వారా నేరుగా ప్రీమియం జమ చేయవచ్చన్నారు. అంతేకాకుండా కామన్ సర్వీస్ కేంద్రాలు, బ్యాంకు శాఖలు ద్వారా కూడా పంటల భీమా నమోదు చేయించుకో వచ్చన్నారు.వచ్చే నవంబర్ డిసెంబర్ నెలల్లో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలను రెండు వారాలకు ఒకసారి చొప్పున నిర్వహించి పంటల బీమా నమోదు కార్యక్రమ పురోగతిని సమీక్షించాలన్నారు.వాస్తవంగా పంటలు సాగు చేస్తున్న రైతులకు సిసిఆర్సి కార్డులను సత్వరమే జారీ చేసి పంటల బీమా సౌకర్యం పొందే విధంగా చూడాలన్నారు.రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించుటకు, ప్రచారం చేయుటకు ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయుటకు వాటాదారులందరిని భాగస్వాములు చేయాలన్నారు.ఈ కాన్ఫరెన్స్ లో నగరంలోని కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్లు వ్యవసాయ సహాయకులకు పంటల బీమా పై అవగాహన కలిగించి జిల్లా వ్యాప్తంగా రైతులను పంటల బీమా లో నమోదు చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి రవికాంత్ కు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, కేడీసీసీ సీఈవో శ్యాం మనోహర్, వ్యవసాయ శాఖ డిడి మనోహర్, ఏడి మణిధర్, సిపిఓ గణాంక అధికారి పద్మజ పలువురు క్షేత్రస్థాయి ఏడీలు మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరినీ అటల్ పెన్షన్ యోజనలో చేర్చండి

### – పథకం అమల్లో రాష్ట్రంలో బ్యాంకుల పనితీరు భేష్

### – పీఎఫ్‌ఆర్‌డీఏ చీఫ్ జనరల్ మేనేజర్ ప్రవేష్ కుమార్




**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** అర్హులైన ప్రతిఒక్కరూ అటల్ పెన్షన్ యోజన పథకంలో చేరేలా బ్యాంకులు కృషిచేయాలని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్‌ఆర్‌డీఏ) చీఫ్ జనరల్ మేనేజర్ ప్రవేష్ కుమార్ అన్నారు.గురువారం పీఎఫ్‌ఆర్‌డీఏ–న్యూఢిల్లీ భాగస్వామ్యంతో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి అటల్ పెన్షన్ యోజనపై విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, ఆహ్వాన్ కన్వెన్షన్‌లో అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పీఎఫ్‌ఆర్‌డీఏ సీజీఎం ప్రవేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అటల్ పెన్షన్ యోజన అమల్లో రాష్ట్రంలోని బ్యాంకులు మెరుగైన పనితీరును కనబరుస్తున్నాయని, గతేడాది దాదాపు 5.61 లక్షల మందిని పథకం కింద నమోదు చేయడం జరిగిందని.. ఇదేవిధమైన పనితీరును ముమ్ముందుకూడా కనబరచాలని సూచించారు.ఎస్–ఎల్‌బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ 18–40 సంవత్సరాల మధ్య ఉన్నవారు పథకంలో చేరొచ్చని, ఇందులో చేరినవారు 60 ఏళ్ల తర్వాత వారి పెట్టుబడులకు అనుగుణంగా కనీసం వెయ్యి నుంచి 5 వేలు పెన్షన్ అందుకోవచ్చని, చాలా తక్కువ ప్రీమియంతోనే ఈ సౌకర్యం లభిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు దేశంలో దాదాపు ఏడుకోట్ల మంది పథకంలో చేరారని, అదే విధంగా రాష్ట్రంలో 31 లక్షల మంది చేరినట్లు వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరినీ పథకం కింద చేర్చేందుకు కృషిచేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో బ్యాంకు మిత్రాలు కీలకంగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి భాగస్వామ్య పక్షాలతో చర్చించిన అనంతరం, పథకం అమలుకు సంబంధించి మంచి పనితీరు కనబరిచిన బ్యాంకులు, బ్రాంచ్ మేనేజర్లు, ఎల్‌డీఎంలు, బిజినెస్ కరస్పాండెంట్లు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎల్‌బీసీ కోఆర్డినేటర్లు ఈ.రాజు బాబు, శ్రీనివాస్ దాస్యం, ఎన్‌టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక, నాబార్డు డీజీఎం, బ్యాంకుల రాష్ట్రస్థాయి కంట్రోలర్లు, ఎల్‌డీఎంలు, బ్రాంచ్ మేనేజర్లు, బ్యాంకు మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## మాన్యువల్ పద్ధతిలోనే

# ఇసుక తవ్వకాలు

### జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి అనుమతులు లేవు – జిల్లా కలెక్టర్, డి కే బాలాజీ



**మచిలీపట్నం అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** జిల్లాలో ఇసుక తవ్వకాలు మాన్యువల్ పద్ధతిలోనే చేపట్టాలని, తవ్వకాలకు జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి ఎలాంటి అనుమతులు లేవని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వాహన రవాణాదారులకు స్పష్టం చేశారు.గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని మీకోసం సమావేశపు మందిరంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఇసుక తవ్వకాలపై రవాణాదారులతో సమావేశమై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ఇసుక రీచ్ ల్లో జెసిబి, ప్రొక్లైన్ వంటి యంత్రాలను ఉపయోగించడానికి వీల్లేదని, కేవలం మనుషులతో (మాన్యువల్) తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఉదాసీనత ఉండదని, నిబంధనలను ఉల్లంఘించిన వారి యంత్రాలను సీజ్ చేసి ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, ఇదే విషయాన్ని ఇతర రవాణాదారులకు సమాచారం అందించాలని సూచించారు.

## జిల్లావ్యాప్తంగా నేటి నుండి

# పశుగణన ప్రారంభం

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** ఈనెల 25వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో పశుసంపద లెక్కింపు ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రకటించారు. గురువారం సాయంత్రం నగరంలోని కలెక్టరేట్ విసి హాలులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21 వ అఖిలభారత పశుగణన గోడ పత్రాలు, పుస్తకాలను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 25వ తేదీ నుండి వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బందిచే పశుసంపద లెక్కింపు కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ఇందుకుగాను 216 మంది ఎన్యూమరేటర్లు, 46 మంది సూపర్వైజర్లను నియమించామన్నారు. ప్రతి ఇల్లు, వ్యాపార సంస్థలు, దేవాలయాలకు తిరిగి పశుసంపదను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్ 2000 నుంచి 3000 గృహాలను తిరిగి పశుగణన నిర్వహిస్తారన్నారు. జిల్లాలో గ్రామ ప్రాంతాల్లో దాదాపు 4,18,831, పట్టణ ప్రాంతాల్లో 1,04,426 గృహాలను తిరిగి పశుగణన అంచనా వేయడం జరుగుతుందన్నారు. పశుసంపద లెక్కింపు 5 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, గతంలో 2019లో 20వ భారత పశుగణన జరిగిందన్నారు.ఎన్యూమరేటర్లు తగు గుర్తింపు కార్డులతో ప్రతి ఇల్లు, వ్యాపార సంస్థలకు వెళ్లి పశు సంపద వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రతి ఇంటికి ఒక స్టిక్కర్ అంటించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని ప్రతి ఇంటి యజమాని, వాణిజ కార్యాలయాలు, దేవాలయాలు ఈ పశుగణనకు సహకరించి పశువుల వివరాలు తెలియజేయాలని కోరారు. పశువులు లేని ఇంటి యజమానులు కూడా సహకరించి తమ వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# పెథరోల్ టీహెచ్‌తో రొయ్యలకు ఈహెచ్ పీ నుంచి రక్షణ




**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) ;** రొయ్యలకు సోకే ఎంటరోసైటోజెన్ హెపటోపీనాయి (ఈహెచ్ పీ) వ్యాధి నుంచి కెమిన్ సంస్థ తయారు చేసిన పెథొరాల్ టీహెచ్ రక్షణ కల్పిస్తుందని కెమిన్ గ్లోబల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ ఎం.రాజ్యలక్ష్మి, కమర్షియల్ డైరెక్టర్ డాక్టర్ సి.సుగుమార్ తెలిపారు. విజయవాడ నోవాటెల్ హోటల్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణా, ఉభయ గోదావరి, నెల్లూరు జిల్లాల్లోని రొయ్యల చెరువుల్లో చేసిన విస్తృతమైన పరిశోధనలు, వాటి ఫలితాలు, రైతుల అనుభవాలను కెమిన్ రీజినల్ టెక్నికల్ మేనేజర్ డాక్టర్ వివేకానంద వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని రొయ్యల పరిశ్రమలో ఏపీ 73శాతం వాటా కలిగి ఉందని చెప్పారు. ఆక్వా రంగంలో ఈహెచ్ పీ వ్యాధిని తమ ఉత్పత్తి పథరోల్ సమర్థంగా ఎదుర్కొని అధిక దిగుబడులను ఇస్తుందని చెప్పారు. ఆరోగ్యవంతమైన రొయ్యలను అందిస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో గ్లోబల్ రీసెర్చ్ అండ్ డవలెప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏం. రాజ్యలక్ష్మి, మార్కిటింగ్ డైరెక్టర్ గ్రిన్, రీజినల్ డైరెక్టర్ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 నాణేల అంగీకరించడంపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రజా చైతన్య ప్రచారం




**ముంబయి అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాల్లో విస్తరించిన తన 430 శాఖలు, 542 బీసీల ద్వారా రూ. 10 నాణేల స్వీకరణపై రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పిఎసి) నిర్వహించింది. రూ. 10 నాణేల చట్టపరమైన చెల్లుబాటుకు సంబంధించి ఉన్న అపోహలను తగ్గించడం, రూ. 10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రిజర్వు బ్యాంకు హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారాన్ని అందించింది. ఈ క్యాంపెయిన్‌లో బ్యాంక్ మొత్తం రూ.10.96 లక్షల విలువైన రూ. 10 నాణేలను పంపిణీ, మార్పిడి చేసింది. గత ఏడాది రూ.16.90 లక్షల విలువైన రూ. 10 నాణేలు పంపిణీ, మార్పిడి చేయబడ్డాయని బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, రీజినల్ హెడ్ వెంకటేష్ చల్లావర్ తెలిపారు.

# ఎపి హైకోర్టుకు కొత్త జడ్జిల నియామకం..

(మొదటిపేజీ తరువాయి)

అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది.వీరి నియామకం కోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఏపీ హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ 'ఎక్స్'లో వెల్లడించారు. అలాగే, కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్ధయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు.ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సీజేగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది జడ్జీల నియామకానికి ఆమోదం ఉంది.

# వైఎస్ జగన్ ఆస్తుల వ్యవహారం..

(మొదటిపేజీ తరువాయి)

జగన్‌కు పలు ప్రశ్నలు సంధించారు. ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలను మార్చారు. కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారు. ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారు కానీ వాస్తవం కాదు. ఈడీ కేసులు, బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబు తున్నారు. సరస్వతి కంపెనీ షేర్లను ఈడీ అటాచ్ చేయలేదు. రూ.32 కోట్ల విలువైన కంపెనీ భూమిని ఈడీ అటాచ్ చేసింది. కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదు. ఏ సమయంలోనైనా షేర్లను బదిలీ చేసుకోవచ్చు. ఏ కంపెనీ ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేసినా.. షేర్ల బదిలీని ఆపలేదు. 2016లో ఈడీ అటాచ్ చేసినందున షేర్ల బదిలీ చేయకూడదని జగన్ వాదిస్తున్నారు. షేర్లు బదిలీ చేస్తే బెయిల్ రద్దవుతుందని వాదిస్తున్నారు. 2019లో 100శాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై సంతకం ఎలా చేశారు. అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో క్లాసిక్, సండూరు షేర్ల కొనుగోలుకు ఎలా అనుమతి ఇచ్చారు? షేర్లను రూ.42 కోట్లకు కొనుగోలుకు తల్లికి ఎలా అనుమతి ఇచ్చారు? అప్పుడు మీ బెయిల్ సంగతి గుర్తుకు రాలేదా? 2021లో జగన్, అతని భార్య షేర్లను తల్లి గిఫ్ట్‌డీడ్ ఎలా ఇచ్చారు? అని షర్మిల ప్రశ్నించారు. ఇటీవల జగన్ ఓ దాక ఈ ప్రాజెక్టును వదులుకోవడం ఇష్టం లేదు. భారతి సిమెంట్స్ బ్యానర్ కింద సరస్వతి సిమెంట్ చేపట్టాలని యత్నం. అందుకే ఇప్పుడు ఈడీ అటాచ్ అంశాన్ని లేవనెత్తారు. షేర్లు బదిలీ చేయలేమని జగన్ చెబుతున్నారు. కంపెనీ భూమి తప్ప షేర్లు అటాచ్ చేయనందున షేర్లు బదిలీ చేయవచ్చని వివరించారు.

# ఉద్యోగులకు అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఏసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యో గుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

# వైసిపి అక్రమాలను ఆపండి

**అమరావతి, అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** తమ స్వార్థం కోసం క్రీడా సంఘాలను అక్రమించుకున్న నాటి వైసిపి ప్రభుత్వ పెద్దల ఆగడాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసో సియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ కోరారు. విజయవాడలో పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ కు నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని విన్నవించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఈ విషయంలో జోక్యం చేసుకుని నిజ నిర్ధారణ జరపాలని, వ్యవస్థలను పక్కదారి పట్టించి ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చెలామణి అవుతున్నమాజీ ఎంపి కోటగిరి శ్రీధర్ అక్రమాలపై విచారణ కమిటీ వేయాలని కొసరాజు డిమాండ్ చేసారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్‌లు శాప్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం లేకుండానే వివిధ జిల్లాల్లో దొంగ సొసైటీ రిజిస్ట్రేషన్‌లను నమోదు చేసారన్నారు. తిరుపతిలోని ఒక హోటల్‌లో అక్రమంగా సమావేశాలు ఏర్పాటు చేసి, ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని మాజీ ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో జరిగిందన్నారు . కేవలం అధికార మదంతో వ్యవస్థాపక సభ్యులను బెదిరించి, జరుగుతున్న అక్రమాలపై నాడు పెదవి విప్పే ధైర్యం కూడా లేకుండా చేసారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ లో జరిగిన పరిణామాలు రాష్ట్ర, భారతీయ క్రీడల చరిత్రలో అత్యుత్తమ-కేస్ స్టడీగా నిలుస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా కొసరాజు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సంయిక్త కార్యదర్శి రాయిడు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరు దీపక్ రాజ్, దత్తారావు, ఎన్ టి ఆర్, కృష్ణా జిల్లాల అధ్యక్షులు మోటూరి సుబ్బరాజు, అనందలాల్ ,వీఎస్ఎస్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్లలకు దురంగా ఉంచాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని మాజీ ఉపరాష్టపతి వెంకయ్యానాయుడు తెలిపారు. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేడుకల్లో భాగంగా మాదాపూర్ శిల్పకళా వేదికపై ఇంటర్నే షనల్ స్కూల్ షేక్‌పేట్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు భాస్కర్ రావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ చిన్నారులు ఫోన్లలకు అలవాటు పడి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వారిని వాటికి దురంగా ఉంచాలన్నారు. చిన్నారులకు ఏం నేర్పిస్తామో వాటినే అలవాటు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కాకర్ల సుబ్బారావు వైద్య రంగంలో చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు నాటికను ప్రదర్శించారు.

# విమానాలకు బాంబు బెదిరింపులు

(మొదటిపేజీ తరువాయి)

ఎయిరిండియా, విస్తారా, ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానాలున్నాయి. మొత్తంగా 11 రోజుల వ్యవధిలో 250 ఫ్లైట్లకు ఈ బెదిరింపులు వచ్చాయి.ఆకాశ ఎయిర్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. అక్టోబర్ 24న తమ సంస్థకు చెందిన కొన్ని విమానాలకు భద్రతాపరమైన అలర్ట్స్ వచ్చినట్లు తెలిపారు. "మా అత్యవసర ప్రతిస్పందన బృందాలు వాటిని పరిశీలిస్తున్నాయి. భద్రత, నియంత్రణ సంస్థల అధికారులతో టచ్‌లో ఉన్నాం. భద్రతాపరమైన నియమావళిని పాటిస్తున్నాం" అని తెలిపారు. ఇండిగో సంస్థ సైతం ఇదే స్పందనను తెలిపింది.వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఇటీవల పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. విమానయాన భద్రతే ప్రభుత్యానికి అత్యున్నత ప్రాధాన్యమన్నారు. బెదిరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం ఉత్తుత్తి బెదిరింపులేనని తేలిందన్నారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి."గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా.. భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటంలేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అనుకోవడం లేదు. హోంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం" అని కేంద్ర మంత్రి చెప్పారు.ఈ నేపథ్యంలోనే 'ఎక్స్'(ట్విటర్), మెటాతో సహా పలు సామాజిక మాధ్యమాల ప్రతినిధులతో వర్చువల్‌గా కేంద్ర ప్రభుత్వ అధికారుల భేటీ అయ్యారు. ఎక్స్ తీరు నేరాలను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందంటూ వారు మండిపడినట్లు సమాచారం.

# ఎపి పాలనా వ్యవహారాల్లో ఏఐ వినియోగం

(మొదటిపేజీ తరువాయి)

సానుకూలంగా స్పందించిన జెన్సన్.. రానున్న రోజుల్లో ఏఐ టెక్నాలజీ ద్వారా అంతర్జాతీయంగా ఎలాంటి విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయో వివరించారు. స్పీచ్ రికగ్నిషన్, మెడికల్ ఇమేజింగ్, సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఏఐ వినియోగానికి అవసరమైన కంప్యూటింగ్ పవర్ టూల్స్, అల్గారిథమ్‌లను ఎన్విడియా అందిస్తోందని వెల్లడించారు.

# కొత్త రైల్వేలైన్‌తో అమరావతి అనుసంధానం

(మొదటిపేజీ తరువాయి)

అంశాల్లో రాష్ట్ర సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రూ.45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణం జరగనుందని, 6 ప్రాజెక్టులు బిడ్డింగ్ దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 15 ప్రాజెక్టులు నిలిచిపోయాయని, 75 ప్రాజెక్టులకు భూసేకరణ సమస్యలు, 23 ప్రాజెక్టులకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నాయన్నారు. మొత్తం 95 ప్రాజెక్టులకు వివిధ సమస్యలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికీ 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టుకు 15 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించా లన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదే శించినట్లు చెప్పారు. దాదాపు రూ.18 వేల కోట్లతో పనులన్నీ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లలో రూ.50 వేల కోట్లతో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం జరగ నుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ మారనుందని తెలిపారు. ఆక్వా, హార్టికల్చర్



ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. రాజధాని నుంచి ఏ ప్రాంతానికైనా అనుసంధానం చాలా కీలకమన్నారు. పది రోజుల స్వల్ప వ్యవధిలోనే కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు కేబినెట్ ముందుకు తెచ్చారని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా పరిటాల మారనుందని కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిటాల వద్ద మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ వస్తుందని వెల్లడించారు. ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 160కి.మీ వేగంతో వెళ్లేలా సెమీ హైస్పీడ్ రైల్వేలైన్ల నిర్మాణం. మొత్తం మూడు కారిడార్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. అమరావతి-హైదరాబాద్, అమరావతి- చెన్నై కారిడార్ల అభివృద్ధి. అమరావతి బెంగళూరు కారిడార్ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. రైల్వే లైన్ ద్వారా అమరావతికి ప్రత్యక్ష అనుసంధానం ఉంటుంది. పరిశ్రమల స్థాపన, ప్రజా రవాణాకు మెరుగైన వ్యవస్థలా ఉంటుంది. బహుళ ట్రాకింగ్ సులభతరంతో పాటు రద్దీని తగ్గిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్ర రూ.252.42 కోట్లు మంజూరు చేసింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద ఆరువరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# కెనడా ప్రధాని ట్రుడోపై అసంతృప్తి జ్వాల

**న్యూఢిల్లీ,అక్టోబర్ 24 :** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటనలు దేశంలో తీవ్ర అసంతృప్తిని కలుగ చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వ్యతిరేక వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అందుకే ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్‌డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు. ట్రూడో రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయపడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. చాలాకాలం లిబరల్స్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్‌డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటివ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చ్ సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటీవ్‌లకు ఉండగా.. లిబరల్స్‌కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్‌కు 21శాతం మంది సానుకూలంగా ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమవద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇదిలావుంటే వలసల నియంత్రణకు కెనడా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశంలోకి అనుమతించే వలసదారుల సంఖ్యను భారీగా తగ్గించేందుకు సిద్ధమైంది. మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాల ప్రకారం.. 2024లో 4,85,000 మందిని శాశ్వత నివాసితులుగా కెనడా గుర్తించింది. అయితే, 2025లో ఈ సంఖ్య 3,80,000లకు మాత్రమే పరి మితం చేసింది. 2027 నాటికి 3,65,000 మందికి మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నాం. కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకురానున్నాం. నియామకాల విషయంలో కంపెనీలు స్థాని కులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో వెల్లడించాల్సి ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో చేపట్టిన సర్వేల్లో ట్రూడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం వెనకంజలో ఉంది. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగి పోతుండటంతో పాటు, దేశీ యంగా ఇళ్ల కొరత విపరీతంగా ఉంది. దీంతో అధికార ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఇటీవల విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు, వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లు ప్రకటించింది. తాజాగా వలసదారుల సంఖ్యను తగ్గించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# అజిత్ పవార్‌కు సుప్రీంకోర్టులో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

హామీ పత్రాన్ని సమర్పించాలని అజిత్ వర్గానికి ఆదేశించింది.ఎన్నికల వేళ.. అజిత్ పవార్ వర్గం 'గడియారం' గుర్తును వినియోగించకుండా నిరోధించాలని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఎన్నో ఏళ్ల పాటు ఎన్సీపీ అధ్యక్షుడిగా వ్యవహరించిన శరద్ పవార్.. ఆ పార్టీ, గుర్తు (గడియారం)తో తనకున్న అనుబంధాన్ని పిటిషన్‌లో వెల్లడించారు. దీనివల్ల ఓటర్లలో గందరగోళాన్ని సృష్టించకుండా.. అజిత్ పవార్ వర్గం కొత్త గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై న్యాయస్థానం తాజాగా విచారణ చేపట్టింది.అలా చేస్తే.. చర్యలు తప్పవుఎన్నికల్లో గడియారం గుర్తును అజిత్ పవార్ ఉపయోగించుకోవచ్చంటూ సుప్రీం ఆదేశించింది. అయితే.. ప్రచార సమయంలో శరద్ పవార్ వర్గానికి నష్టం వాటిల్లకుండా గమనిక ద్వారా ప్రజలకు స్పష్టంగా తెలపాలని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించబోమని నవంబర్ 6లోగా హామీ పత్రాన్ని సమర్పించాలని అజిత్ వర్గానికి ఆదేశించింది. ఒకవేళ ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు చేపడతామని హెచ్చరించింది.కాగా.. ఎన్సీపీని చీల్చి శిండే వర్గంలో చేరిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించింది. అంతేకాకుండా, ఆ పార్టీ జెండా, ఎన్నికల గుర్తు (గడియారం)ను కూడా వారికే కేటాయించింది. శరద్ చంద్ర పవార్ వర్గానికి.. 'బూరుగ ఊదుతున్న వ్యక్తి' గుర్తును ఈసీ ఖరారు చేసింది. గడియారం కోసం న్యాయపోరాటం చేసిన శరద్ పవార్‌కు సుప్రీంకోర్టులో నిరాశే మిగిలింది.

# సామాన్యులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

బ్రాండ్ ద్వారా పప్పులను తక్కువ ధరలకు అందించడానికి చర్యలు తీసుకుంది. కందిపప్పు, శనగ పప్పు, పెసర పప్పు, ఎర్ర పప్పుల ధరలను అందుబాటులోకి తెచ్చే చర్యలు ప్రారంభించింది.రిటైల్ ధరలకు భారత్ బ్రాండ్ తో బియ్యం, పప్పులుఇక ఈ చర్యలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తృణధాన్యాలు మైసూర్ పప్పులను భారత బ్రాండ్ లో చేర్చింది. భారత్ బ్రాండ్ ను దేశవ్యాప్తంగా కేంద్రం గత సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రారంభించింది. తొలిదశలో బియ్యం, గోధుమ పిండితో పాటు, పప్పులను రిటైల్ ధరలకు అందుబాటులోకి తీసుకువచ్చింది.అయితే తాజాగా భారత్ బ్రాండ్ రెండవ దశ ప్రారంభోత్సవం సందర్భంగా శనగపప్పు కిలో ధరను 58 రూపాయలు గాను, మైసూర్ పప్పు 89 రూపాయలు గానూ నిర్ణయించింది. ఈ ధరలు మార్కెట్ ధరల కంటే కనీసం 20% నుండి 25% వరకు తక్కువగా ఉన్నాయని పేర్కొంది. ఈ ధరలు బఫర్ స్టాక్ నుండి సబ్సిడీతో అందించబడతాయని కేంద్రం తెలిపింది.ప్రభుత్వం సహకార సంఘాలకు మూడు లక్షల టన్నుల శనగపప్పు 68,000 టన్నుల మైసూర్ పప్పులను కేటాయించింది. శనగపప్పు మైసూర్ పప్పు రిటైల్ మార్కెట్లో త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నట్టు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. భారత్ బ్రాండ్ ద్వారా అందించే ఈ నిత్యవసర సరుకులు ఈ కామర్స్ ప్లాట్ఫామ్స్, రిటైల్ స్టోర్ లో అందించడం కోసం చర్యలు తీసుకుంటున్నట్టు కూడా ఆయన పేర్కొన్నారు .విపరీతంగా పెరుగుతోన్న ధరలను నియంత్రించే ప్రయత్నంలో, సామాన్యులకు అందుబాటు ధరలలో నిత్యావసరాలను అందించటంలో భాగంగానే సబ్సిడీపై పప్పులను అందించాలని కేంద్రం నిర్ణయించింది. కాగా, మార్కెట్ లో శనగపప్పు రూ.110, మైసూర్ పప్పు రూ.115కు పైనే ఉంది. అమెజాన్, జియోమార్ట్‌తో పాటు బిగ్‌బాస్కెట్, బ్లింకిట్‌లో భారత్ బ్రాండ్ సబ్సిడీ పప్పులను ఆర్డర్ పెట్టుకోవచ్చు.నేషనల్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కన్స్యూమర్ కోపరేటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అలాగే సెంట్రల్ రెండు సహకార సంఘాల ద్వారా రిటైల్ మార్కెట్లో సబ్సిడీతో కూడిన పప్పులను అందించనున్నాయి. ఏది ఏమైనా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు గుడ్ న్యూస్ అని చెప్పాలి.

# ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం..!

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం మధ్య.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరం వద్ద దాటుతుందని తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని వెల్లడించారు. కళింగపట్నం,భీమునిపట్నం, విశాఖ పట్నం , గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపారు. అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. గురువారం ఒడిశాలో తుఫాన్ తీరం దాటనుంది. తుఫాన్ ప్రభావం జిల్లాపై ఎక్కువగా చూపనుందని.. ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం బలమైన ఈదురుగాలులు.. గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడించింది. దీంతో జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (08942-240557) ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు. తుఫాన్ తీరం దాటాక.. భారీవర్షాలు రెండు రోజుల పాటు కురుస్తాయని.. పైగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయా మండలాల్లో అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్‌రూమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గం గురించి ప్రత్యేక బులిటెన్ విడుదల చేయనున్నారు. తీరప్రాంత మండలాల్లో తుపాను ప్రభావాన్ని.. నష్టాన్ని గుర్తించేందుకు.. ఇరవై డ్రోన్లను సిద్ధం చేశారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు గూగుల్ షీట్స్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే నాగావళి, వంశధార, బహుదా నదులు.. సాగునీటి చెరువులు... సముద్ర తీరప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. తుఫాన్ రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రజలకు ఏవిధమైన నష్టం కలగకుండా.. సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రణస్థలం మండలం కొవ్వాడ నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు సముద్రతీరం వరకు బుధవారం సాయంత్రం నుంచీ ఈదురుగాలులు వీస్తున్నాయి. అలలు ఎగసి పడుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ప్రధానంగా ఉద్దానం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తితలీ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని ఇప్పటికీ మరచి పోలేకపోతున్నారు. తాజాగా దానా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటు చేసు కోవడంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో హిరమండలం, జలుమూరు తదితర మండలాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో తుఫాన్ వస్తే.. తమకు పంట నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.25వేలకు పైగా ఖర్చు చేశామని.. పంట చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ ముప్పు వెంటాడుతోందని ఆవేదన చెందుతున్నారు.

# ఎపికి కేంద్రం శుభవార్త

**న్యూఢిల్లీ,అక్టోబర్ 24 :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రాజధాని నిర్మాణం జరగనుండడంతో రైల్వే లైన్ మరింత దోహదపడనుంది రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహ దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమర లింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. బిహార్‌లో రూ.4,553 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నర్కతియాగంజ్-రక్సాల్- సీతా మఢీ -దర్భంగా; సీతామఢీ-ముజఫర్‌పూర్ కారిడార్ డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. మొత్తంగా 256 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టుతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరనుంది. ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ రైల్వే ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు. అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం. అంతర్జాతీయంగా పోటీతత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడనుంది.

# ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్



**హైదరాబాద్,అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయమయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.

# ఉచిత ఇసుక విధానంకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉచితంగా ఇసుక ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..
- అక్రమంగా రవాణాచేస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు పిడి యాక్ట్ సైతం అమలుచేస్తాం...
- వలసపల్లిలో ఇసుక రీచ్‌ను ప్రారంభించిన మంత్రి కొలుసు పార్ధసారధి





**ఏలూరు/ముసునూరు, అక్టోబరు, 24:** ప్రజలకు పారదర్శకంగా ఎటువంటి అబ్బందులు లేకుండా ఉచిత ఇసుక సరఫరాకు నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీకి ప్రభుత్వం కట్టుబడివుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి గారు స్పష్టం చేశారు. గురువారం ముసునూరు మండలం వలసపల్లి, యల్లాపురం గ్రామలలో ఉచిత ఇసుక రీచ్ లను ఆయన ప్రారంభించారు. తొలుత రాష్ట మంత్రి కొలుసు పార్ధసారధి గారికి నూజివీడు ఆర్డిఓ యం. వాణి పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఐదేళ్లపాటు ఇసుకను ఇస్టారాజ్యంగా త్రవ్వేశారని, అంతటితో ఆగకుండా ఇసుక ధరలు పెంచి ప్రజలు, నిర్మాణదారులపై భారం మోపారన్నారు. అయితే ప్రజలకు ఇసుక కొనుగోలు బారం కాకూడదని, నిర్మాణ రంగానికి ఊతం ఇవ్వాలన్న ఆలోచనతో ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చామన్నారు. అయితే జూలై మాసం నుంచి అధిక వర్షాలు , వరదలు మూలంగా రాష్ట్రంలో నదులన్నీ జలకళతో నిండిపోయాయన్నారు. దాంతో ఇసుక తీయడానికి ఆటంకాలు ఏర్పడి, కొంత అందుబాటులోకి రాకపోవడం జరిగిందన్నారు. ఇలా రకరకాల ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఇప్పుడున్న రీచ్ లతోపాటు రాష్ట్రంలో మరో 108 కొత్త రీచ్ లకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. తద్వారా ఇసుక సరఫరా పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ఇసుక లభ్యతను మెరుగుపరచడానికి అక్రమ రవాణా నిరోధించి నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. సీనరేజ్, డి.ఎం.ఎఫ్. మెరిట్ ఫీజులకు మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనివలన టన్నుకు రూ. 88/-లు చెల్లించవలసివుండేదని దీనిని రద్దుచేయడం మూలంగా రూ. 265 కోట్లు ప్రభుత్వంపై భారమైనప్పటికీ రద్దుచేయడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరైనా తమ గృహనిర్మాణాలకు అవసరమైన ఇసుకను సొంతంగా లోడింగ్ కోసం లేబరు,ట్రాక్టర్లు వినియోగించుకొని ఇసుకను తీసుకువెళ్లేందుకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు. అయితే స్థానికంగా ఎప్పటినుంచో ఇసుక లోడింగ్ పై జీవనోపాధి చేసుకుంటున్న కార్మికులు లోడింగ్ చార్జీల కోసం రూ. 400/-లు కోరడం జరిగిందని ఈ పనులపై ఆధారపడి ఉన్నారుకాబట్టి, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్థాయిలో కార్మికులకు లోడింగ్ చార్జి ఎంతమేర తగ్గించకలిగే పరిస్థితివుందో పరిశీలించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ట్రాక్టర్లు రవాణాచార్జి ఎక్కువ వసూలు చేస్తున్నారని తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. దీనిపై గ్రామ దూరాన్నిబట్టి సబబు అయిన ధర వసూలు చేయాలని ఇష్టారాజ్యంగా వసూలు చేసేందుకు వీలులేదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ట్రాక్టర్ల యజమానులు సమావేశమై ధర నిర్ణయించి వివరాలను సబ్ కలెక్టర్ కు అందజేస్తే వారు ఉప రవాణా కమీషనరు వారి పరిశీలనకు పంపడం జరుగుతుంద న్నారు. అదే విధంగా ఇసుక రీచ్ వద్ద విఆర్ఓ, సచివాలయ సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచడం జరుగుతుందన్నారు. రీచ్ కు వచ్చే ట్రాక్టర్ నెంబరు, డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరు, ఎవరికి ఇసుక రవాణా చేస్తున్న భవనయజమాని వివరాలు నమోదు చేయడంజరుగుతుందన్నారు. ఆవివరాలను సంబంధిత గ్రామాల్లో సచివాలయ సిబ్బందిచే క్రాస్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. అందులో ఏమైనా వ్యత్యాసాలు ఉంటే ఆ ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్లో ఇసుక తీసుకువెళ్లి లారీల్లో లోడింగ్ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా, అధిక ధరకు ఇసుకను విక్రయించినా అటువంటి వారిపై పిడియాక్ట్ అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలకు అవసరమైన ఇసుకను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిని ప్రభుత్వం ఒక భాద్యతగా తీసుకుందని ముఖ్యమంత్రి స్థాయిలో ఉచిత ఇసుక విధానం పర్యవేక్షింపబడుచున్నదన్నారు. తొలుత ఇసుక లోడింగ్ చేస్తున్న కార్మికులతో లోడింగ్ చార్జీల విషయంపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి గారు చర్చించారు.

## తైక్వాండో పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల పతాకాల పంట

- యూనివర్సిటీ స్థాయిలో 6బంగారు, 1వెండి పతాకం
- యూనివర్సిటీ టీంకు 3గురు ఎంపిక



**వేటపాలెం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల విద్యార్థులు ఇటీవల జెఎన్టియుకె యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో పతాకాల పంటను సృష్టించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ జేఎన్టీయూ కాకినాడ అక్టోబర్ 22న తమ సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో జేఎన్టీయూ యునివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల నుంచి 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. వీరిలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు 6 గురికి స్వర్ణ పతకాలు, ఒక వెండి పతకం సాధించారన్నారు. అనంతరం కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ తైక్వాండో ఉమెన్ క్యాటగిరి లో 53 కిలోల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి పి శ్రీలేఖ బంగారు పతకం సాధించగా జేఎన్టీయూకే విద్యార్థి పద్మప్రియ రెండో స్థానంలో నిలిచిందని, 46 కేజీల విభాగంలో రైస్ కళాశాల విద్యార్థి శ్యామలి బంగారు పతకం సాధించగా జెఎన్టియుకె విద్యార్థులు శ్రీ సత్య 2వ స్థానంలో, ఈశ్వరి, పావని మూడో స్థానంలో నిలిచారన్నారు. 49 కేజీల విభాగంలో చైతన్య కళాశాల విద్యార్థి దేవకి బంగారు పతకాన్ని సాధించగా ఎం వి ఆర్ కళాశాల విద్యార్థిని హరి చైతన్య రెండవ స్థానంలో నిలిచింది, 57 కిలోల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి పి బాలురేఖ బంగారు పతకాన్ని సాధించగా జెఎన్టియుకె విద్యార్థి నాగలక్ష్మి రెండో స్థానంలో నిలిచింది. 73 కేజీల విభాగంలో వినీత, 62 కేజీల విభాగంలో పవిత్ర బంగారు పతకాలు సాధించారని తెలిపారు. పురుషుల క్యాటగిరిలో 54 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి వి మణిదీప్ బంగారు పతకాన్ని సాధించగా రెండవ స్థానంలో ఎస్ జె డి మ్యాస్సిలి, మూడో స్థానంలో వి ఆర్ సిద్ధార్థ విద్యార్థి రోహిత్, జెఎన్టియుకె జి తేజ నిలిచారన్నారు. 58 కేజీల విభాగంలో మలినేని కళాశాల షాహిద్ బంగారు పథకాన్ని, 63 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి పి నాగ శ్రీహరి బంగారు పథకాన్ని ఆదిత్య కళాశాల టి పవన్ కుమార్ రెండో స్థానంలో నిలిచారు. 67 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి డి యజ్ఞ బంగారు బతకాన్ని సాధించగా ఎస్ ఆర్ జి ఈ సి విద్యార్థి డి మోక్షజ్ఞ సాయి రెండవ స్థానంలో నిలిచారు. 74 కేజీల విభాగంలో జేఎన్టీయూకే విద్యార్థి ఏస్ శంకర్ రావు బంగారు పథకాన్ని సాధించగా ఆర్కే కళాశాల విద్యార్థి ఎన్ సూర్య గణేష్ రెండవ స్థానంలో నిలిచారు. 80 కేజీల విభాగంలో లెనోవా కళాశాల విద్యార్థి చరణ్ బంగారు పతకం సాధించగా నిమ్రా కళాశాల విద్యార్థి షేక్ మసూద్ రెండో స్థానంలో నిలిచాడు. 87 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి షేక్ షాహిద్ బంగారు పతకం సాధించగా బీబీసీ కళాశాల విద్యార్థి దుర్గా అభినయ్ రెండో స్థానంలో నిలిచాడని తెలిపారు. పతకాలు సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేత్ర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ముడా పరిధిలో నిర్మించే భవనాలకు, లే అవుట్లకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** ముడా పరిధిలో నిర్మించే భవనాలకు లేఔట్లకు తప్పనిసరిగా అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని భవన నిర్మాణాలు, లేఔట్ లపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముడా అధికారులను ఆదేశించా రు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్లో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక సంస్థ, పెడన మున్సిపాలిటీ తో పాటు, సి ఆర్ డి ఏ పరిధి మినహా మిగతా మండలాలు ముడా పరిధిలోకి వస్తాయని, ఈ పరిధిలో నిర్మించే భవనాలకు, లేఅవుట్లకు అనుమతుల మంజూరు ప్రక్రియ కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. భవన నిర్మాణాలకు ప్రాథమిక అనుమతులు ఇచ్చాక ఏవైనా లోపాలు ఉంటే స్టాప్ వర్క్ ఆర్డర్ ఎలా అమలు అవుతుందో కలెక్టర్ ఆరా తీశారు. అనుమతులు పొందిన భవనాలు వారు ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నిర్మిస్తున్నారా లేదా సమగ్ర వెరిఫికేషన్ విధానం అమలు చేయాలన్నారు. అనుమతులు లేకుండా నిర్మిస్తుంటే నిబంధనల మేరకు నోటీసులు జారీ చేయడం, అవసరమైన చర్యలు చేపట్టుటకు స్పష్టమైన విధానం అమలు చేయాలన్నారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండా లేఔట్లు వేయకూడదని, లేఔట్ నిబంధనల ప్రకారం 15% మార్టిగేజ్ , 10% ఓపెన్ స్పేస్ ఉండాలని అన్నారు., నగరపాలక సంస్థలో, మున్సిపాలిటీలలో ప్రత్యేక టౌన్ ప్లానింగ్ విభాగం ఉంటుందని, కానీ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు ఉంటారని, వీరికి భవన నిర్మాణాలు, లేఔట్ల అనుమతులపై వర్క్ షాప్ నిర్వహించి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్, ముడ విసి ఇంచార్జ్ గీతాంజలి శర్మకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, డిపిఓ జె అరుణ, ముడా ప్లానింగ్ అధికారి డి. శాంతిలత, ముడ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవిశంకర్, ఐ. పద్మావతి, నగరపాలక సంస్థలో టీపిఓ కె శ్రీహరి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే శానిటేషన్, సెక్యూరిటీ పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

- మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్
- వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట. ప్రకాష్ డిమాండ్




**నూజివీడు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శానిటేషన్ మరియు హాస్పటల్ సెక్యూరిటీ కార్మికుల సమావేశం జరిపి ఆ తర్వాత హాస్పిటల్ మెయిన్ గేట్ ముందు ధర్నా చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పూదోట. ప్రకాష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలని, వీరికి ప్రతినెలా వెయ్యాలి,పిఎఫ్ మరియు ఈఎస్ఐ ప్రతినెలా కాంట్రాక్టర్ జమ చేయాలి, వీరికి మున్సిపల్ కార్మికులతో పాటు వీరిని ఆప్కాస్ లో కలపాలి, సమాన పనికి సమాన వేతనం క్రింద 26000 ఇవ్వాలి,, వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలి, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల. పుల్లారావు, హాస్పిటల్ కార్మికులు నల్లమోతు. శివ వెంకటేశ్వరరావు, యు. పద్మ, మరియమ్మ, కే నాగేశ్వరమ్మ, సుమలత, సత్య కుమారి, రత్నకుమారి, అజయ్, ఆదిత్య, సుందరి, ఏలియా, పవన్ కుమారి, సుధా, లక్ష్మి, అనిల్, ఫయాజ్ భాష, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు



**బాపట్ల, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు, పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని విద్యాలయాల్లో విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో "సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర" అను అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు స్కూల్ లు, కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అను అంశంపై పోలీస్ అధికారులు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి దశ నుంచే సమాజం, పోలీస్ వ్యవస్థ, చట్టాలు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన పెరుగుతుందన్నారు. తద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ, వాటిని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బాధ్యతమైన పౌరులుగా ఎదిగి భవిష్యత్తులో సమసమాజాన్ని స్థాపిస్తారన్నారు. అంతేకాకుండా సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన కలగడం వలన పోలీసులు పట్ల సమాజం పట్ల ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటారని తెలిపారు.

## జలాలపురంలో రెవెన్యూ గ్రామ సభ

### భూ రి సర్వేపై 65 విన్నపత్రాలని అందిస్తున్న రైతులు



**పెదకూరపాడు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని జలాలపురం గ్రామంలో గురువారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ డానియల్ మాట్లాడుతూ బోరే సర్వేపై రైతులకు ఎదురవుతున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు ఈ సందర్భంగా జలాలపురం గ్రామానికి రైతులు 65 వినతి పత్రాలను తాసిల్దార్ డానియల్ కు సమర్పించారు వారికి సమస్య పరిష్కార దశగా చూస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే సహాయ ఫౌండేషన్ లక్ష్యం

### సహాయ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉస్మాన్ భాష

**మచిలీపట్నం అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక)** : సహాయ ఫౌండేషన్ పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని, సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఉస్మాన్ భాష తెలిపారు. సహాయ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి వారు మెగా కంటి వైద్య శిబిరాన్ని శనివారం మల్కాపట్నం పాత రైల్వే స్టేషన్ రోడ్,ప్రభుత్వ ఆసుపత్రి వెనక భాగంలో గల సహాయ సేవా క్యాంటీన్ లో నిర్వహించనున్నారన్నారు. ఈ మెగా వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఆపరేషన్ అవసరమైన వారికి పూర్తిగా ఉచితంగా ఆపరేషన్ చేస్తారన్నారు. ఆసుపత్రి వారు వాహనాన్ని నగరంలోనుండి, ఆపరేషన్ చేయించే ప్రాంతానికి తీసుకువెళ్లి వారే ఆపరేషన్ చేయించి మరల బందరు నగరంలోనే దింపుతారన్నారు. భోజనం కూడా వారే ఏర్పాటు చేస్తారన్నారు. ఆపరేషన్ పూర్తి ఉచితమన్నారు. ఆపరేషన్ చేయించిన తర్వాత రెస్ట్ తీసుకునే సమయంలో కొంత మొత్తని ఆర్థికంగా కూడా సహాయం చేస్తారన్నారు. కళ్లజోడులు కావలసిన వారికి కేవలం 300/- రూపాయలతో కళ్లజోడులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని బందరు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవలసినదిగా కోరుతున్నామని ఉస్మాన్ భాష తెలిపారు. వివరాలకు: 7013781789,86882 35377 ఈ పై నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నేటి నుంచి పశు గణన కార్యక్రమం ప్రారంభం



**బాపట్ల అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** పశు గణన కార్యక్రమం బాపట్ల జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా సంయుక్త కలెక్టర్ గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 4.80 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల్ పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్ప నకు ఉపకరిసస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి వేణుగోపాల్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వి శ్రీనివాసరావు, పశు సంవర్ధకశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఏం రాజారావు అధ్యక్షతన సమావేశం



**బల్లికురవ అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు గ్రామ సంఘాల విఓఏలు మరియు అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అన్ని గ్రామ సంఘాల విఓఏలు అధ్యక్షులు హాజరు కావడం జరిగింది. సిఐఎఫ్,స్త్రీనిధి,ఉన్నతి,లక్ పతి దిది మిగిలిన అంశాలపై రివ్యూ చేయడం జరిగింది. ముద్ర,నారిశక్తి, PMEGP, PMFME ఋణలకు లబ్ధిదారులను త్వరగా గుర్తించి బ్యాంక్ లకు అందచేయాలని,వయోజన విద్య,లోకోస్,ఆడిట్ ల గురించి వివరించడం జరిగింది. స్త్రీనిధి,ఉన్నతి పెండింగ్ ఉన్న గ్రామ సంఘాలు త్వరగా రికవరీ చేయించాలని మరియు మొబైల్ బుక్ కీపింగ్ ప్రతినెల 15వ తేదీ లోపే పూర్తి చేయాలని అన్ని గ్రామ సంఘాలు గ్రామ సంఘ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారావు ,స్త్రినిది మేనేజర్ నాగ శంకర్ , సీసీ పేరయ్య ఎంఎస్ అధ్యక్షురాలు కే. రమాదేవి, ఎఫ్పిఓ సిబ్బంది,అకౌంటెంట్లు పాల్గొన్నారు

## సంతృప్తికరంగా సేవలు



**బాపట్ల, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక)** బాపట్ల జిల్లాలోని వివిధ ప్రభుత్వాసుపత్రుల నందు నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా అందించుచున్న సేవలను పరిశీలించుటకు ఢిల్లీ నుండి కేంద్ర ప్రభుత్వ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వరుణ్ గైకి ఆధ్వర్యంలో కేంద్ర బృందం 23 , 24వ తేదీల్లో బాపట్ల జిల్లాలోని ఏరియా హాస్పిటల్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లను సందర్శించడం జరిగింది. అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. వారి దృష్టికి వచ్చిన అంశాలను తెలియజేయుట కొరకు గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తో సమావేశమయ్యారు. వారి దృష్టికి వచ్చిన అంశాలను తెలియజేసి అనేక సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం అడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల ద్వారా నేషనల్ హెల్త్ మిషన్ సంబంధించిన సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు వారు గమనించిన అంశాలపై రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి అందిస్తామని తెలియజేశారు .ఈ సమావేశంలో డిఐఓ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రోగ్రాం ఆఫీసర్స్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**వేటపాలెం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని దేశాయిపేట పంచాయితీ రామానగర్ లో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో గురువారం రైడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 2100/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన, వాటిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అట్టహాసంగా యువజనోత్సవాలు ప్రారంభం

**విద్యార్థుల్లో కళా నైపుణ్యానికి వేదికగా యువజన ఉత్సవాలు**
**విద్యతో పాటు కళలపై కూడా ఆసక్తి పెంచుకోవాలి**
**పరిపూర్ణ జీవితానికి అన్ని రంగాల్లో ప్రావీణ్యం అవసరం**
**ఉపకులపతి ఆచార్య కే.గంగాధరరావు**



**గుంటూరు : అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా 2024-2025 యువజన ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. యువజనోత్సవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్ ఆడిటోరియంలో ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి యువజన ఉత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు మాట్లాడుతూ విద్యతోపాటు అదనంగా క్రీడలు, కళ రంగాలపై విద్యార్థులు దృష్టి సారించినట్లయితే పరిపూర్ణ జీవితాన్ని పొందగలుగుతారని పేర్కొన్నారు. కళా రంగంలో ప్రతిభ ఉన్నవారికి అనేక రకాల విజయాలు సొంతమవుతాయని సూచించారు. వ్యక్తిగత రంగంతో పాటు సమిష్టిగా రాణిస్తే ఆయా రంగాలలో విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అటువంటి విజయాలు సమాజాన్ని మేల్కొలిపేలా ఉంటాయని సూచించారు. నేడు పెద్ద పెద్ద ఉద్యోగస్తులు, సాఫ్ట్వేర్ రంగాల్లో వారు కూడా వీకెండ్ పేరుతో ఆట పాటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ఈ యువజన ఉత్సవాల వేడుక విద్యార్థుల్లో దాగివున్న కళానైపుణ్యతను ప్రదర్శించేందుకు అవకాశం గా భావించి విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు. విశ్వవిద్యాలయం కళా రంగంలో కూడా అనేక రకాల తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న థియేటర్, సినీ ఆర్టిస్టు, పారిశ్రామికవేత్త డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు మాట్లాడుతూ భావితరాలకు నేటి విద్యార్థులు పునాదిరాళ్ల వంటి వారన్నారు. రేపటి జీవనరంగం నేటి యువతతో నిండివుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఒక స్పార్క్ మాదిరిగా వెలుగులు వెదజల్లాలని పిలుపునిచ్చారు. వారిలో ఉన్న నైపుణ్యాలను పదును పెట్టి విజయాలు పొందాలని సూచించారు. కృషి, పట్టుదల, నిజాయితీ ఉన్నట్లయితే విజయాలు మీ సొంతమవుతాయని సూచించారు. నవతరం యువతతోనే సాధ్యమని అన్నారు. రాబోయే భవిష్యత్తుకు నేటి యువత నిదర్శనంగా నిలుస్తారని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా యువత వారికున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇటువంటి కళా రంగ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు .ఐటీ ,వ్యాపార రంగాలతో పాటు దేశ భవిష్యత్తును నిలిపేందుకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు . ఒక లక్ష్యంతో ముందుకు సాగినట్లయితే విజయం చేకూరుతుందని అన్నారు. జీవన రంగంలో పైకి ఎదగాలంటే కళా రంగం తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. నేటి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించి వారి పేరు ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలని సూచించారు. రెక్టార్ ఆచార్య కే . రత్న షీలా మణి మాట్లాడుతూ విద్యార్థులు మూడు రోజుల ఈ ఉత్సవాలలో సాంస్కృతిక, సాహిత్య, కళ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వేదికగా నిలుపుకోవాలని సూచించారు. క్లాస్ రూమ్ లో విద్యార్థిని మాత్రమే చూస్తామని ఇటువంటి వేడుకల ద్వారా ఆ విద్యార్థుల్లో ఉన్న కళాకారులను, క్రీడాకారులను చూస్తామని పేర్కొన్నారు. నిగూడమైన నైపుణ్యాలు వెలికి తీసేందుకు సృజనాత్మకతను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు వేడుక గా నిలుస్తాయని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ కళా నైపుణ్యంతో విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వాలన్నారు. తద్వారా మానసిక ప్రశాంతతతో పాటు సమాజ వికాసానికి తోడ్పాటు అందించాలన్నారు. యువ జనోత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మురళీమోహన్ మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలో 30 కళాశాల నుంచి విద్యార్థులు ఈ యువజన ఉత్సవాలలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీ లో వారికి అవసరమైన వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కోఆర్డినేటర్ ఆచార్య పి .జాన్సన్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సిద్దయ్య, ఆచార్య ప్రమీలారాణి, ఆచార్య ఎన్ వి కృష్ణారావు, ఆచార్య ధనలక్ష్మి, ఆచార్య ఈ మాధవి, ఆచార్య త్రిమూర్తి రావు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్వానంగా కొనిదేన - మార్టూరు వెళ్లే రహదారి



**బల్లికురవ అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** బల్లికురవ మండలంలోని కొనిదేన గ్రామం నుంచి గంగపాలెం మరియు మార్టూరు వెళ్లే రహదారి పూర్తిగా నాశనం అయిందని స్థానికులు చెప్తున్నారు. వర్షాలు పడినప్పుడు రోడ్డుపై నీరునిలిచిపోయి గుంతలు ఏర్పడడం జరుగుతుంది. కొనిదేన నుంచి మార్టూరు రహదారి గుండా వెళ్లాలంటే తీవ్రంగా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మించాలనిగ్రామస్తులు కోరుకుంటున్నారు.

## పట్టభద్రులందరూ తప్పనిసరిగా
# వాటర్‌గా నమోదుకండి

**: తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్**



**గుంటూరు : అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** పట్టభద్రులందరూ గతంలో ఓటు వేశామని, గతంలోనే ఓటరుగా నమోదయామని ఇప్పుడు మళ్లీ ఓటరుగా నమోదవ్వాల్సిన అవసరం లేదని ఉన్న అపోహలను తొలగించుకొని పట్టభద్రులైన వారందరూ మళ్లీ తప్పనిసరిగా కృష్ణ,గుంటూరు పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఓటరుగా నమోదు చేయించుకోవాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్లు,స్టాఫ్ నర్స్, సిబ్బంది, సుమారు 1000 మందికి పైగా ఉన్నారని వీరిలో గ్రాడ్యుయేట్ లకు ఓటరు నమోదు ఫారాలు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో పూర్తిచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గారు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ లందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకొని ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయినటువంటి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఎమ్మెల్యే నసీర్ కోరారు. మాజీ మంత్రి, న్యాయవాద పట్టబద్రుడు, అత్యంత సీనియర్ రాజకీయ నాయకుడు అయినా అలపాటి రాజేంద్రప్రసాద్ ఎన్నికైనట్లయితే పట్టబద్రుల తరఫున పెద్దల సభకు ఎన్నికై గ్రాడ్యుయేట్ల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ తోపాటు కార్పొరేటర్ పోతురాజు సమత, పోతురాజు చంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్ల ప్రభాకర్, జాగర్లమూడి శ్రీనివాస్, ఎల్లావుల అశోక్, లాయర్ జిలాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను ఆర్థిక రాజకీయ రంగాలలో కూడా అమలు చేయాలి

*సుప్రీమ్ కోర్ట్‌కు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగ రాజు మాదిగ ఫిర్యాదు*



**మంగళగిరి అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ 7గురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం..ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత పై ఆయా రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ చారిత్రక, సంచలన తీర్పును వెలువరించిన విషయం అందరికీ విదితమే అని చిలుకూరి నాగరాజు అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో నాగరాజు మాదిగ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేవలం విద్యా, ఉద్యోగ రంగాలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నది.ఈ నేపథ్యంలో ఎస్సిల్లోని బాగా వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సదరు తీర్పును ఆర్థిక, రాజకీయ రంగాలలో కూడా అమలు చేయవలసిన ఆవశ్యకత ఉందని సుప్రీమ్ కోర్ట్ కు తెలియచేస్తూ.ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగ రాజు మాదిగ సుప్రీమ్ కోర్ట్ ఫిర్యాదుల విభాగానికి ఈమెయిల్ ఐడి ద్వారా ఫిర్యాదు చేసామని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కథేవరపు కోటేశ్వర రావు మాదిగ, వైఎస్ఆర్సీపీ నాయకులు, ఈపురి ఆదాం, చంద్ర మాదిగ, అట్రాసిటీ నిరోధక చట్టం పరి రక్షణ కమిటీ నాయకులు పులి దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టేపోగు బాబురావు బేతపూడి సాంబయ్య మాదిగ, వేమూరి వందనం మాదిగ, సుద్దపల్లి దాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మృతులు బల్లికురవ వాసులుగా గుర్తించారు



**బల్లికురవ అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** అద్దంకి మండలంలోని శ్రీనివాస్ నగర్ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్పారు. ఈప్రమాదంలో బల్లికురవ మండలంలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన కాసిం సైదా. కొమ్మినేని వారి పాలెం గ్రామానికి చెందిన మీరావాలిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ఆసుపత్రికి తరలించారు.

## అగ్గిపెట్టెల పేరుతో సిగరెట్లు అక్రమ రవాణా

*నకిలీ బ్రాండెడ్ సిగరెట్లను పట్టుకున్న సి జి ఎస్ టి అధికారులు*




**గుంటూరు : అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** పన్ను చెల్లించని నకిలీ సిగరెట్ ఉత్పత్తులు అక్రమంగా రవాణా అవుతున్నట్లు గుంటూరు సెంట్రల్ జీఎస్టీ అధికారులు గుర్తించారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో 39 4059 నంబర్ గల మిని లారీ సిగరెట్ల లోడుతో వెళు తుండగా గురువారం కేంద్ర జీఎస్టి నిఘా విభాగం అధికారులు వాహనాన్ని అడ్డుకొని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో దేశీయంగా తయారు చేయబడిన సిగరెట్లు వున్నాయి. అనుమానం వచ్చి డ్రైవర్ వద్ద వున్న ఇన్వాయిస్ ను అధికారులు పరిశీలించగా అందులో సిగరెట్లకు బదులు అగ్గిపెట్టెలు వున్నట్లుగా నమోదుచేసి వుంది. వాటి విలువను 2 లక్షల 77 వేలు గా చూపించారు. లారీలో వున్న 46 పాలీ బ్యాగులను వూడదీసి చూడగా అందులో మొత్తం 11 లక్షల 4 వేల సిగరెట్లు వున్నట్లు గుర్తించారు. సిగరెట్ పాకెట్లన్ని, అగ్గిపెట్టెల పాకెట్లను పోలిన విధంగానే వున్నాయి. అయితే సిగరెట్లకు సంబంధించిన ఇన్వాయిస్ లు చూపించడంలో డ్రైవర్ విఫలమయ్యాడు. ఇది ప్రభుత్వానికి వర్తించే సుంకాల చెల్లింపును సూచించేవిధంగా వుంది. సిగరెట్లకు జి ఎస్ టి చెల్లించలేదని నిర్ధారణ అవటంతో సిగరెట్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు, లారీని మరియు డ్రైవర్ ను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుకున్న సిగరెట్లు జి టి పి ఎల్ స్టెప్ మరియు గోల్డ్ విమల్ పేర్లతో వున్నాయి. సిగరెట్ల ప్యాకెట్లపై వున్న ఎం ఆర్ పి ప్రకారం మార్కెట్ లో వీటి విలువ సుమారు 50 లక్షలు వుంటుందని అంచనా. ముఖ్యంగా సిగరెట్ ప్యాకెట్ లపై తయారుదారి వివరాలు, తయారు తేదీ మరియు గడువు తేదీతో సహా అవసరమైన గుర్తులు లేకపోవటంతో వీటిని నకిలీ బ్రాండెడ్ ఉత్పత్తులుగా అధికారులు నిర్ధారించారు. రవాణా చట్టబద్ధతపై అనుమానస్పదంగా వుండటంతో, దీనిని అక్రమ రవాణాగా అధికారులు తేల్చారు. ఈ విషయంపై ప్రస్తుతం విచారణ కొనసాగుతుంది. ఇదిలా వుండగా గుంటూరు సి.జి.ఎస్.టి కమిషనరేట్ లో గత ఐదు నెలల్లో 3.17 కోట్ల విలువైన అక్రమ సిగరెట్లు పట్టుకున్నారు. సెంట్రల్ జి ఎస్ టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి సారథ్యంలో యాంటి ఎవేషన్ అధికారులు బి.లక్ష్మినారాయణ, జి.రవికుమార్, ఎం.నాగరాజు , గాదె శ్రీనివాసరెడ్డి, నవీన్ రాజు, యుగంధర్, టీవీజీకే మూర్తి సిగరెట్ల ఆపరేషన్ లో పాల్గొన్నారు.

## ఎంపీడీవో కుసుమకుమారి సేవలు మరువలేనివి

**టిడిపి సీనియర్ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు**



**కురిచేడు, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** ప్రకాశం జిల్లా కురిచేడు మండలం ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై బల్లికురవ వెళ్లిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుసుమ కుమారిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు...ఈ సభలో మండలంలోని సీనియర్ టిడిపి నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తక్కువ కాలంలో పనిచేసిన సేవా దృక్పదముతో ఎంపీడీవో కుసుమ కుమారి మండలంలో చిరునవ్వుతో అందరినీ కలుపుకొని తమ సేవలు అందించి అందరి మన్నలను పొందారన్నారు.ఎంపీపీ ప్రతినిధి బెల్లం సురేష్ మాట్లాడుతూ నాయకులను కలుపుకొని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా ఎంపీడీవో కుసుమకుమారి చేశారన్నారు.మాజీ జడ్పిటిసి వరికూటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంపీడీవో కుసుమ కుమారి ప్రజలకు అందించిన సేవలను దృష్టిలో పెట్టుకొని అధికారులు గ్రామాలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి టీం గా పని చేయాలని కోరారు.సదా ఫౌండేషన్ డైరెక్టర్ ముక్తిపుడి కిరణ్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఎదురైన సమస్యలను పరిష్కరించుటకు ఎంపీడీవో కుసుమకుమారి ట్రబుల్ షూటర్ గా పనిచేసి ఒక దిక్సూసిగా మాదిరి చూపారన్నారు.మండల విద్యాశాఖ అధికారి వస్త్రం నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బందికి ఎదురైన సమస్యలు పరిష్కరించుటలో ఎంపీడీవో ఎంతో చొరవ చూపారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి వైసిపి పార్టీల నాయకులు ఆవుల వెంకటరెడ్డి ఎన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి రామయ్య, బొల్లం వెంకట నరసయ్య, ఎస్.కె మస్తాన్వలి, కార్యదర్శులు వెంకట్రావు చాంద్ బి జగన్మోహన్ రెడ్డి భాష సర్పంచులు ఎంపీటీసీలు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ ఇండస్ట్రియల్ డైరక్టర్‌కు
# డ్రోన్ హ్యాకథాన్ అవార్డు



**గుంటూరు : అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఇండస్ట్రియల్ డైరక్టర్‌గా సేవలందిస్తున్న ప్రసాద్ పాండాకు డ్రోన్ హ్యాకథాన్‌లో అవార్డు లభించిందని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ వారు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్స్‌లో ప్రతిష్టాత్మకంగా న్విహిస్తున్న "అమరావతి డ్రోన్ సమ్మిట్-2024"లో తమ వర్సిటీకు చెందిన ఇండస్ట్రియల్ డైరక్టర్ ప్రసాద్ పాండాకు డ్రోన్ హ్యాకథాన్‌లో మూడవ బహుమతి అందుకున్నారని వెల్లడించారు. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేతుల మీద అవార్డుతో పాటు రూ.50,000 వేల నగదు బహుమతిని పొందారని తెలియజేసారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ కోసం డ్రోన్‌లను ఎలా ఉపయోగించుకోవచ్చు ప్రాజెక్ట్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, పట్టణ అభివృద్ధికి డ్రోన్‌లను ఉపయోగించడానికి అత్యంత ప్రభావవంతమైన విధానాన్ని ప్రతిపాదించినందుకు గాను ఈ అవార్డు లభించిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నగరాల్లో ట్రాఫిక్ నమూనాలను పర్యవేక్షించడానికి, డ్రోన్‌ల వినియోగాన్ని, రహదారి నిర్వహణ లేదా కొత్త మౌలిక సదుపాయాలు అవసరమయ్యే ప్రాంతాలను అధికారులు గుర్తించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ చురుకైన విధానం మరింత సమర్థవంతమైన పట్టణ అభివృద్ధికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, వనరులను బాగా కేటాయించడానికి దారితీస్తుందన్నారు.

## వివిఐటిలో అమేయా 2కే24 సాంకేతిక సదస్సు




**గుంటూరు : అక్టోబర్ 24 ( ఆంధ్రపత్రిక )** వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ మరియు స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ విద్యార్థి విభాగము ఆధ్వర్యంలో అక్టోబర్ 24,25 తారీఖులలో రెండురోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు అమేయా 2కే24 సాంకేతిక వేడుకలను ఏపి టెక్నాలజీ సర్వీసెస్ ఎమ్. డి అండ్ సి.ఈ.ఓ, కస్టమ్స్ అండ్ జి.ఎస్.టి కమీషనర్ ఎమ్. రమణా రెడ్డి, జింధాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ఆపరేషన్స్ ప్రసిడెంట్ ఎమ్.వి.చారి ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సులో టెక్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్ యాడ్బ మరియు కాంపొనెంట్ క్లాష్ వంటి సాంకేతిక పోటీలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సాంకేతిక కళాశాలల నుండి 1100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్. రమణా రెడ్డి మాట్లడుతూ సాంకేతిక సదస్సులలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం, అధునాతన సాంకేతిక విధానాలు అలవరుతాయని అన్నారు. సాంకేతిక సదస్సులలో విజేతలుగా నిలవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను దక్కించుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. ఎమ్. వి. చారి ముట్లడుతూ విద్యార్థులు వాస్తవికతకు దగ్గరగా ఉండాలని అన్నారు. సాంకేతిక మార్పులను గమనిస్తూ ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డా౹౹ కె. గిరిబాబు, డైరెక్టర్ డా..రావెల నవీన్, మెకానికల్ విభాగాధిపతి డా౹౹ టి.శ్రీనివాసరావు సంధానకర్త వి. కిరణ్ కుమార్, సేమ్ విద్యార్థి విభాగం సభ్యులు జి. సాయిగణేష్, ఏ. సిద్ధార్థ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మాల్ పత్రికల సమస్యలు పరిష్కరిస్తాం

-యాడ్స్ విడుదల చేస్తాం: సమాచార,పౌర సంబంధాలు శాఖ డైరెక్టర్ హామీ.
-ఎంప్యానల్డ్ పత్రికల పెండింగ్ ప్రక్రియ పూర్తికి ,కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ఆదేశాలు



**అమరావతి, అక్టోబర్ 24, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో స్థానిక పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరిస్తామని సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్ల హామీ ఇచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఏపీ ఎంప్యానల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(రి. నెం.312/2024)ప్రతినిధి బృందం ఆయనతో గురువారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు.ఎంప్యానల్డ్ దిన పత్రికలకు నెలకి ఒకటి చొప్పున యాడ్ రేటు కార్డు ప్రకారం విడుదల చేయాలని, రేటు రేటు కార్డు పెంచాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్మాల్ దినపత్రికలకు ఎంప్యానల్డ్ పూర్తి చేయాలని,కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఆయనను కోరారు. వార, పక్ష, మాస పత్రికలకు యాడ్స్ విడుదల చేయాలని కోరారు.స్థానిక దినపత్రికలు పిరియాడికల్స్ కు అక్రిడేషన్లు పెంచాలని జీ ఎస్ టీ,ఇన్కమ్ టాక్స్ రిటర్న్ నిబంధనను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ .ఎంప్యానల్డ్ దిన పత్రికలకు సమాచార శాఖ యధావిధిగా యాడ్స్ విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు.అక్రిడేషన్లు పెంచుతామని తెలిపారు.పెండింగ్ లో ఉన్న ఎంప్యానల్డ్ ఫైళ్లను క్లియర్ చేయాలని , కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. డైరెక్టర్ తో చర్చించిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. సత్య నారాయణ, ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్,ఎన్.కోటేశ్వరావు, కార్యదర్శి మల్లెల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి తొండపు మారుతీ రావు తో పాటు పలు పత్రికల ఎడిటర్లు ఉన్నారు.

## నిడుబ్రోలు డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కమిషనర్



**పొన్నూరు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు పట్టణ మునిసిపల్ డంపింగ్ యార్డును గురువారం కమిషనర్ రమేష్ బాబు పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో చెత్త వ్యర్థాలు క్రమబద్ధంగా వేస్తున్నారా లేదా, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి డంపింగ్ యార్డులో విధులు సక్రమంగా నిర్వహిం చాలని హెచ్చరించారు. మున్సిపల్ ట్రాక్టర్ల ద్వారా వచ్చే వ్యర్థాలు రోడ్లపై వేయకుండా యార్డులోనే క్రమబద్ధంగా వేయాలని సూచించారు.అవసరం మేర డంపింగ్ యార్డు నిర్వహణ చేయాలన్నారు. ఆయనతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్,సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలి



**బాపట్ల అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఆరోగ్య కేంద్రాల నందు ప్రజలకు అందిస్తున్న సేవలు, అవసరమైన సౌకర్యాల గురించి వైద్యులను వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రమునకు వచ్చు రోగులకు సకాలంలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.ఈ సమావేశము నందు పట్టణంలోని ఆరోగ్య కేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లపై
# వేధింపులు ఆపాలి



**కాకినాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు మానుకోవాలని యూనియన్ కోరింది. ఇటీవల కరప మండలం పెనుగుదురు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ను రాజకీయ వేధింపుల వల్ల ఆమె ఆత్మహత్యాయత్నం పాల్పడిన నేపథ్యంలో యూనియన్ సభ్యులు గురువారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముందుగా జేసీకి తర్వాత తర్వాత డ్వామా పీడీ ఏ వెంకటలక్ష్మిలకు వినతి పత్రాన్ని అందించామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కడమటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తమపై రాజకీయ వేధింపులు పెరిగాయని దానిని తక్షణమే అయికట్టాలన్నారు. అలాగే మండల పరిధిలోని బదిలీలు చేయాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని జేసీ, పీడీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సలాది శ్రీనివాస్, రాయుడు శివ సత్యనారాయణ, గొల్లపల్లి ప్రదీప్ కుమార్, గుబ్బల సత్యవేణి సిద్ధాంతపు శివ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు




**అచ్యుతాపురం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** ఈనెల 27న అనగా ఆదివారం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల అచ్యుతాపురం వేదికగా జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించబడతాయి. మూడు విభాగాలుగా క్విజ్, సైన్స్ ప్రయోగాల పోటీ మరియు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుందని, జిల్లా వ్యాప్తంగా 70 స్కూల్ నుంచి 70 టీములు పాల్గొంటాయని, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంతి పాలిటెక్నిక్ ప్రతినిధి ధర్మిరెడ్డి ప్రసాద్, జెవివి ప్రతినిధి రామ్ కుమార్ పాల్గొన్నారు.

## వేపాడ, వల్లంపూడి గ్రామాలకు
# నేడు విద్యుత్ అంతరాయం

**విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు**



**వేపాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ విద్యుత్ ఉప కేంద్రంలో 11 కె.వి మండల హెడ్ క్వార్టర్ ఫీడర్ నిర్వహణ పనులు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

## కస్తూరిబా స్కూలును సందర్శించిన
# మండల స్థాయి అధికారులు



**వేపాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంపిడిఓ సూర్యనారాయణ గ్రామీణ నీటి సరఫరా విభాగం డి.ఈ.ఈ పైడిరాజు, ఏఈ దేవీ, తదితరులు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, సివిల్ ఇంజనీరింగ్ పనులను, పారిశుధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పిల్లలకు భోజనం వడ్డించడమే కాకుండా వారితో సహపంక్తి భోజనం చేశారు. పరిసరాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ సూచించారు. ఈ పరిశీలనలో వారితో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## అగమ్యగోచరంగా వరి రైతుల పరిస్థితి

◆తుస్సుమన్న తుఫాన్ వర్షాలు

◆పల్లం వరి కాస్త పండినా

ఆందోళనకరంగా మెట్టు వరి పరిస్థితి



**వేపాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మండలంలో వరి పంట పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అవిగో వర్షాలు, ఇవిగో తుఫాన్ వర్షాలు అంటూ జరిగిన ప్రచారం ఎక్కువైనప్పటికీ వర్షాలు మాత్రం తక్కువగానే పడ్డాయి.అలాగే తుఫాన్ ముప్పు పొంచి ఉందని,భారీ ఎత్తున వర్షాలు పడతాయని జరిగిన ప్రచారంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. కానీ దానా తుఫాన్ చిరునామా ఎక్కడ వుందో తెలియకుండానే వెళ్లిపోగా ఎండలు మండిపోతున్నాయి.గతంలో పుష్కలంగా వర్షాలు పడిన తర్వాత పెద్ద పెద్ద చెరువులు బాగా నిండగా చిన చిన్న బందల్లో మాత్రం అంతంతగానే నీరు చేరడంతో మెట్టు వరి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రస్తుతానికి పల్లపు భూముల్లోని వరి పంట ఆశాజనకంగానే ఉన్నప్పటికీ భవిష్యత్తులో వర్షాలు పడకుంటే మెట్టు వరితో పాటు పల్లం పొలాల్లోని వరి పంట కూడా తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. మరి వరుణుడు కరుణిస్తాడో లేదో కొద్ది రోజులు వేచి చూడాల్సిఉంది.

# బోట్స్ మ్యాన్ సొసైటీలకు లక్ష్యాలను నిర్దేశించాలి

**ఇసుకను అందుబాటులో ఉండేలా చూసుకోవాలి....**
**జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** ప్రతి రోజు ఇసుక రిచ్‌ల నుంచి కనీసం వెయ్యి మెట్రిక్ టన్నుల ఇసుకను త్రవ్వకం చేసేలా బోట్స్ మ్యాన్ సొసైటిలకు లక్ష్యాలను నిర్దేశించి, ఇసుకను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, వినియోగదారునికి సక్రమంగా ఇసుకను అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే డిసిల్టేషన్ పాయింట్స్ ను బోట్స్ మ్యాన్ సొసైటిలకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. చిన్న రీచేస్ నుంచి 1000 మెట్రీక్ టన్నులు, పెద్ద రేచేస్ నుంచి 2500 నుంచి 3 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రతి రోజు అందుబాటులో ఉంచేలా త్రవ్వకాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే తొలి దఫాలో 44 బోట్స్ మ్యాన్ సొసైటి లకు అనుమతులు ఇవ్వగా, రెండు దశలో మరో 74 సొసైటిలకి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా గుర్తించిన 74 బోట్స్ మ్యాన్ సొసైటిలకి రిచ్‌ల కేటాయింపు జరపాలన్నారు. జిల్లాలో గుర్తించినా 17 ఓపెన్ రీచ్ లలో నీటి నిలువలు ఉండడం వల్ల ఇంకా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని, వాటిలో 16 ఓపెన్ రీచ్‌లకి డిఎల్ఎస్‌సి అనుమతులు జారీ చేశామని అధికారులు తెలిపారు. అవి అందుబాటులోకి వస్తే 11 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోనికి, రానున్న రెండు మూడు రోజుల్లో వాటి ద్వారా కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు ఇసుక రీచ్ స్థాయికి అనుగుణంగా త్రవ్వకాల కోసం లక్ష్యం నిర్దేశిస్తూ ఆదేశాలు జారీ చేస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది డి సిల్టేషన్ పాయింట్స్ వాడపల్లి, ఔరంగబాద్, ఔరంగబాద్-2, ఏరినమ్మ, కొవ్వూరు, దొండగుంట రేవు, ధవళేశ్వరం రెండు పాయింట్స్, రాజమహేంద్రవరం అర్బన్ (కోటి లింగాల రేవు)లలో ఇసుక అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఆయా రీచ్ పాయింట్స్ సమీపంలోని సచివాలయం ద్వారా ఆఫ్ లైన్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఆయా సచివాలయంలో జారీ చేసే పర్మిట్ పత్రాలు, ట్రక్కు షీట్ అనుసరించి, రీచ్‌లలోకి అనుమతించనున్నట్లు కలక్టర్ పేర్కొన్నారు. ఏ రీచ్ ఏ సచివా లయంకు అనుసంధానం చెయ్యడం జరిగిందో ప్రముఖంగా ప్రదర్శించాలన్నారు. సీజ్ చేసిన, ఇసుక నిలవ ఉంచిన పాయింట్స్‌లో అందుబాటులో ఉండే ఇసుకను ఆఫ్ లైన్ విధానంలో ప్రభు త్వ పనులకు జరిపే కేటాయింపులకి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. వినియోగదారుడికి ఎటు వంటి ఆటంకం లేకుండా ఆన్లైన్‌లో సరఫరాపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లర్ల బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుందని మిల్లర్ల కు తెలియ చేయాలన్నారు.

రానున్న రెండు మూడు రోజుల్లో బ్యాంకు గ్యారంటీ జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ కు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కోరడం జరిగింది. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డి ఆర్వో జి.నర సింహులు, ఆర్డీవోలు ఆర్.కృష్ణ నాయక్, రాణి సుస్మిత, మైన్స్ ఏడి డి.ఫణి భూషణ్ రెడ్డి, ఎస్ ఈ ఇరిగేషన్ జి.శ్రీనివాసరావు, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, ఎస్ ఈ విద్యుత్ కె.తిలక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**ఎంపీడీవో కుమార్**



**అనంతగిరి, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** సచివాలయ సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అనంతగిరి ఎంపీడీవో ఏవివి కుమార్ హెచ్చరించారు. మండలంలో గల కొండిబ సచివాలయాన్ని ఆయన గురు వారం సందర్శించి సచివాల సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుమార్ మాట్లాడుతూ మండలంలో గల అన్ని సచివాలయ సిబ్బంది ప్రతిరోజు బయోమెట్రిక్ విధానంలో హాజరు వెయ్యాలని సూచించారు. వారి వారి జాబ్ చార్ట్ మేరకు విధులు నిర్వహించాలన్నారు నిలిచిపోయిన గృహాల నిర్మాణానికి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు త్వరితగతిన పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి గ్రామాల్లో బాల్య వివాహాలపై గిరిజనులలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఆయా సచివాలయ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలను తనిఖీలు చేసి సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అంటువ్యాధులు ప్రజలకు ఉన్న పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేయించాలన్నారు. విధులు పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం కొండిబ గ్రామంలో గల మంచినీటి భావిని పరిశీలించి నీటి నాణ్యతను పరిశీలించారు. మంచినీటి బావుల్లో క్లోరినేషన్ ఎప్పటికప్పుడు చేయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొడ్డును మర్యాదపూర్వకంగా కలిసిన కొండేటి ధర్మరాజు



**కోరుకొండ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండలం కాపవరం ఫిషర్ మెన్ సొసైటీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కొండేటి ధర్మరాజు పాలకవర్గం, డైరెక్టర్‌లు తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కొండేటి ధర్మరాజు, పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు పాలకవర్గం, పాలకవర్గ డైరెక్టర్లు వెంకటరమణ చౌదరిని బూరుగుపూడిలో ఉన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసిన సందర్భంగా నూతన పాలకవర్గాన్ని, ప్రెసిడెంట్ ధర్మరాజు, వైస్ ప్రెసిడెంట్ పులిదిండి వెంకటేశ్వర్లు, సెక్రటరీల మట్టాడి వెంకటేశ్వర్లును చౌదరి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.వన్నె తెచ్చే విధంగా సేవలందించాలని, సొసైటీ సభ్యుల అభ్యున్నతికి, సొసైటీ ఆదా యాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వపరంగా సొసైటీకి అందించాల్సిన సహకారం కోసంతన వంతు కృషి ఉంటుందన్నారు. ఈకార్యక్ర మంలో కాపవరం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు తెలగంశెట్టి శ్రీను, వల్లేపల్లి దుర్గారా వు, మారిశెట్టి రమణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటి బాబు, కొండేటి రాకేష్, సునీల్, కాపవరం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీగా రాజశేఖరంను గెలిపించుకోవాలి



**కాకినాడ, అక్టోబర్ 24(ఆంధ్రపత్రిక):** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థిగా తమ కూటమి పార్టీలు మద్దతు ఇస్తున్న సీనియర్ టీడీపీ నాయకులు పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకోవాలని ఎన్డీఏ కూటమి కోరింది. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ ఎన్నికపై ఆ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టబద్రుల నియోజవర్గం తరపున పోటీ చేస్తున్న రాజశేఖరంను గెలిపించుకోవాలని కూటమి నేతలు చెప్పారు. నవంబర్ ఆరో తేదీ లోగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి రాజశేఖరం సభకు పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, సూపర్ బజార్ చైర్మన్ నర్సింగ్ ఆదినారాయణ కూటమి నాయకులు సీ రామ్ కుమార్, మల్లిపూడి వీరు, పెంకె శ్రీనివాస్ బాబా, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, జహీరుద్దీన్ జిలాని, గుత్తుల రమణ, సంగాని నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, ముగ్గళ్ల బాబూరావు, చిందాన సూరిబాబు, నమ్మి సత్య వేణి, పిల్లారిశెట్టి రాజేశ్వరి, సుంకర తిరుమల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆ సచివాలయం కార్యదర్శి అంటే
# అధికారులందరికీ హడల్?

**◆స్థానికుడైనా ఆయనకు బదిలీ చేస్తే అధికారులకు దండనే! ◆పారిశుధ్యం పనులు చేపట్టకపోయినా చర్యలుండవు ◆ఆయనకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలం సుమీ.**




**వేపాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అంటే మండల,జిల్లా స్థాయి అధికారులందరికీ హడలేనని అంటున్నారు. మండలంలో నాలుగు పంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉండగా అందులో మూడు పంచాయతీలకు ఆయనే కార్యదర్శి. అధికార మత్తులో మునిగి తేలుతున్న ఆయన ఏ పంచాయతీలోని ప్రజలకు ఆయన అందుబాటులో ఉండరు. నెలల తరబడి పారిశుధ్యం పనులు చేపట్టరు. జిల్లా కలెక్టరు అంబేద్కర్‌కు ఫిర్యాధు చేసినా చర్యలు ఉండవు. జిల్లాలోని గుర్లలో డయేరియా మృతులతో అట్టుడికితున్నప్పటికి మండలంలోని బానాది గ్రామంలో ఆయన పారిశుధ్యం పట్టించుకోకపోవడం అతని నిర్లక్ష్యానికి నిలువుటద్దం అని చెప్పవచ్చు. రాజకీయంగా ఉన్న పలుకుబడితో ఆయన స్థానికుడైనప్పటికి బదిలీ కాకుండా చూపిన చేతివాటం పై ఇక్కడ సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇంతకీ ఆ పంచాయతీ కార్యదర్శి ఎవరా అని అనుకుంటున్నారా? అతనెవరో కాదు. మండలంలోని బల్లంకి పంచాయతీ కార్యదర్శి అలుగోజు మూర్తి. మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన మూర్తి బానాది, కరకవలస పంచాయతీలకు కూడా ఈయనే ఇంఛార్జి కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ ఏ ఒక్క పంచాయతీలోను సక్రమంగా విధులకు హాజరవరు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాధు చేసినా చర్యలు శూన్యం. ఎందుకంటే అధికార పార్టీ నేతల అందండలు ఈయనకు పుష్కలంగా ఉంటాయని పంచాయతీ కార్యదర్శులే అపుడపుడు అంటూ ఉంటారు. ఎందుకంటే ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో మహిళలని కూడా చూడకుండా మండలానికి చెందిన కార్యదర్శిలందరిని ఇతర మండలాలకు నిర్దాక్షిణ్యంగా అధికారులు బదిలీ చేశారు. ఓకే నిబంధనల మేరకే అధికారులు వారిని బదిలీ చేశారనీ అందరూ అనుకున్నారు. కానీ మండల కేంద్రం వేపాడకు చెందిన మూర్తిని మాత్రం వేపాడ మండలంలోనే ఎలా ఉంచారన్నది ఎవరికీ అర్థం కానీ ప్రశ్నగా మిగిలిపోయింది. ఇలా జరిగిందంటే ఈ పంచాయతీ కార్యదర్శికి అధికార పార్టీలో ఎంత పలుకుబడి ఉందో ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. స్థానిక ఎమ్మెల్యే,ఎంపీల ఒత్తిడి మేరకే మూర్తికి బదిలీ జరగకుండా అధికారులు అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అయితే అధికారుల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు బలంగా వినిపిస్తోంది. మరి అదికారులు ఏం చేస్తారో చూడాల్సి ఉంది.

# ప్రభుత్వ బావిని ఆక్రమించి అక్రమ నిర్మాణం



**అరకులోయ,అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ గుత్తేదాడు గిరిజననేతరుడు ప్రభుత్వ బావి ఆక్రమించుకొన స్థలంలో అప్పలరామ్ దర్జాగా అక్రమ బినామీ నిర్మాణం చేస్తున్నారని స్థానిక చొంపీపంచాయతీ గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండల కేంద్రంలో చొంఫీ గ్రామపంచాయతీ కొత్తవలస గ్రామంలో ప్రముఖ నిర్మాణ గుత్తేదారుడు అప్పలరామ్ బావిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, గ్రామంలో ప్రజలకు గతంలో ఉపయోగకరంగా బోరు బావి (నుయ్యి) ఆక్రమించుకొని అక్రమ బినామీ నిర్మాణం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పనులు నిలుపుదల చేయాలని ఇచ్చిన నోటీసులు సైతం ధిక్కరిస్తున్న గుత్తేదారుడు నిర్మాణం చేస్తున్నాడని. అనుమతి లేని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బహుళ మూడవ అంతస్తు భవన నిర్మాణనికి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నాడని అవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు పనులు నిలుపుకుదల చెయ్యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా జి ప్లస్ త్రీ భవనం, డూప్లెక్స్ ఇల్లు నిర్మాణం పనులు చేపడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు, వివిధ వార్త పత్రికల్లో వచ్చిన కథానానికి చొంఫీ పంచాయతీ అధికారులు స్పందించారు. అయితే ఇల్లు పన్ను, కరెంటు బిల్లు రసీదు చూపించుకొని బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సబమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గిరిజన చట్టాలు కొత్తవలస గ్రామానికి వర్తించదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. 1/70 ఆదివాసి చట్టాలు కొత్తవలస గ్రామంలో వర్తించదన్న ట్లుగానే ఇస్తానుసారంగా దర్జాగా ప్రభుత్వా అనుమతి లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణం నిర్మిస్తున్నారని పలువురు గగోలు పెడుతున్నారు. మండలంలోని స్థానిక పాలకుల అండదండలతోనే ఆ గుత్తేదారుడు అక్రమ బినామీ నిర్మాణాలు నిర్మిస్తున్నారని, పల్లెటూరులో సైతం ప్రభుత్వా అనుమతిలేని బహుళ అంతస్తులు వాణిజ్య సముదాయం నిర్మాణం చేపడుతున్నారని విమర్శాలు వినిపిస్తున్నాయి. అనుమతి లేని అక్రమ బినామీ నిర్మాణాలపై జిల్లా అధికారులు చొరవ తీసుకుని నిర్మాణా పనులు నిలుపుదల చేయాలని స్థానిక గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన
## బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాల విద్యార్థిని



**వేపాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ పంచాయతీ శివారు గ్రామమైన బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (ఎం.ఈ. సి) చదువుతున్న సింగంపల్లి హేమశ్రీ అండర్ 19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు గురువారం తెలిపారు. కాగా హేమశ్రీ ఈనెల 22న విజయనగరం రాజీవ్ స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు హేమశ్రీని వ్యాయామ ఉపాధ్యాయులు రమణ తదితర పాఠశాల సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# పనికిరాని... సర్వేలతో కాలయాపనా?

**- రెండేళ్ల నుంచి అధికారులు చేసిన ఘనకార్యం ఇదేనా...**

**వి.ఆర్. పురం.అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** వి ఆర్ పురం కూనవరం మండలాలకు హౌస్ స్ట్రక్చర్ సర్వే నోటిఫికేషన్ వేసి రెండు ఏళ్ళు అవుతున్నా సరే ఇంకా సర్వేలతో కాలయాపన చేస్తున్న అధికారులు పోనీ సర్వేలు చేసేది నమోదు కాని మిగిలి పోయిన కట్టడాలకు కాదు. కాలం యాపన కే.. చట్టప్రకారం ప్రకారం రెండేళ్లు గడిచిపోయిన తర్వాత అప్పుడు వేసిన నోటిఫికేషన్‌కు అమలు చేయడానికి చట్ట ప్రకారం చెల్లదు. ఈ చట్టం అధికారులకు పట్టదు. జనాల జీవితాలతో ఆడుకుంటారా పోలవరం బ్యాక్ వాటర్ వల్ల నానా కష్టాలు పడుతున్న ప్రజలు అన్ని విధాల నష్టపోవడం వారి కర్మ అని అనుకోవడామేనా? 2013 చట్ట ప్రకారం అప్పుడు వేసిన నోటిఫికేషన్ చెల్లుబాటు అవుతుందా? జిల్లా కలెక్టర్ ఈ విషయంలో కలుగజేసుకోరా.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిపోయిన తర్వాత ఒక్కళ్ళకి కూడా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం రాదు ఎందుకంటే అందరూ కొంపలు దాంట్లో మునిగి కూలిపోతాయి అప్పుడు ఇల్లు ఉండవు కాబట్టి ఎవరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం ఉండదు.. స్ట్రక్చర్ వేల్యూలో కొందరి నివాసాలలో కట్టడాలు నమోదు కాలేదు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అవి ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. అసలు ఈ సర్వేలు నిజమైనా? ప్రజలు కళ్ళు కప్పడానికి చేస్తున్న సర్వేలా..? బీసీ కాలనీవాసులు మొత్తుకొని మొరపెట్టుకు న్న వారి గురించి పట్టించుకున్న నాథుడే లేడు. స్థానిక నాయకులు ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఏ అధికారి ఆ సమస్య తీర్చింది లేదు అన్ని కంటతుడుపు చర్యలే కాలం ముగిసిన నోటిఫికేషన్కు సర్వేలు చేయటం చట్టప్రకారం చెల్లుబాటు అవుతుందా రెండు సంవత్సరాలైనా ఈ సర్వేలు ఒక కొలిక్కి రాకపోవడానికి కారణం ఎవరు..? సరైన అవగాహన లేక నిర్వాసితులను నిండా ముంచారు ఇళ్లలోనే కొన్ని కట్టడాలు అవగాహన లేక సరిగా నమోదు చేయలేదు. ఎంతమంది అర్జీలు పెట్టుకున్నా ఫస్ట్ మొదటి వేసిన పిఎన్ నోటిఫికేషన్ అనగా ప్రైమరీ నోటిఫికేషన్‌లో ఉన్న కట్టడాలను లెక్కలోకి తీసుకుంటా మని అధికారుల సమాచారం. మరి ఇప్పుడు రావడానికి కారణమేమీ.. మొదటి నోటిఫికేషన్‌లోనే కట్టడాలు పడలేదు మహానుభావులారా అంటే అప్పుడు పేపర్ నోటిఫికేషన్ లోనే ఉన్నవి లెక్కలు చేస్తా అనడం కరెక్టేనా.. మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పత్తిపాక గ్రామానికి ఇళ్ల విలువను ప్రకటించారు. ఈ ప్రకటించిన సొమ్ము విని గ్రామస్తులు నివ్వరు పోయారు ఒక తాటాకు ఇల్లు కట్టుకు న్న 20000 రూపాయలు కాదు కదా 50,000 పైనే అవుతుంది కానీ ఒక్కొక్క ఇంటికి 20 నుంచి 50 వేలు లెక్క కట్టిన ఘనత ఇప్పటి అధికారులకే దక్కుతుంది. రెండేళ్ల నుంచి అధికారులు చేసిన ఘనకార్యం ఇదేనా.. రెండేళ్ల నుంచి విలువ కట్టడానికి అధికారులకు సమయం సరిపోలేదా? అన్ని లక్షల ఇల్లు ఉన్నా యా? నోటిఫికేషన్ వేసిన ఇళ్లకు తక్షణమే పరిహారం ప్రకటించి నమోదు కానీ ఇళ్ల ను వెంటనే నమోదు చేసి వారికి కూడా పరిహారం అందజేయాలి.

# ఇళ్ల పట్టాల సమస్యను సమగ్రంగా విచారించి పరిష్కరిస్తాం



### గత ప్రభుత్వం హడావిడిగా ఇళ్ల పట్టాలు ఇచ్చింది

### 434 మంది లబ్ధిదారులలో 113 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు

### అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తాం

### ప్రజావాణి సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**రాజానగరం/ కోరుకొండ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):**గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు హడావిడిగా ఇళ్ల పట్టాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మండి పడ్డారు. రాజానగరం మండలంలో 434 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చామని, చెప్పుకున్న గత ప్రభుత్వం అందులో 113 పట్టాలకు మాత్రమే సంతకాలు చేసారని, మిగిలిన పట్టాలకు సంతకం లేకుండా లబ్ధిదారులకు అందజేసారని, ఇచ్చిన పట్టాలకు కూడా స్థలం చూపించకుండా ప్రజలను మోసం చేసారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 434 మంది లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల పట్టాల విషయంలో అనేక అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. చాలా మందికి ఇప్పటికీ పూర్తి స్థాయిలో ఇళ్ల పట్టాలు అందలేని పరిస్థితి తమ దృష్టిలో ఉందన్నారు. ఇళ్ల పట్టాల సమస్యను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించడానికి ఇప్పటికే అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. గత ప్రభుత్వంలోని పాలకులు రాజానగరం ప్రజలను మోసం చేసిన విషయం ప్రజలందరికీ అర్థం అయ్యిందన్నారు. ఇళ్ల పట్టాల అవకతవకలపై స్థానిక తహసీల్దార్ తో కలిసి కొంచెం ఆలస్యమైనప్పటికీ శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తామన్నారు. ప్రస్తుతం ఇళ్ల పట్టాలు తీసుకుని ఇల్లు నిర్మించుకున్న వారికి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే ఈసమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎలక్ట్రికల్ పోల్స్ వేయాల్సి ఉందని, ఇందుకు అవసరమైన సుమారు 85 లక్షల రూపాయలను గృహనిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ అధికారులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేసేందుకు తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. కొంచెం ఆలస్యమైనప్పటికీ అర్హులైన ప్రతీ ఒక్కరికీ పూర్తి స్థాయిలో ఇళ్ల పట్టాలు ఇప్పించి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇక్కడున్న





ప్రజలెవరూ అధైర్య పడవొద్దని భరోసా కల్పించారు.

**త్వరలో ఇళ్ల పట్టాలకు సంబంధించి కొత్త పాలసీ:**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం త్వరలోనే ఇళ్ల పట్టాలకు సంబంధించి నూతన పాలసీని తీసుకువస్తుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఎన్నికల ముందు హడావిడిగా ప్రజలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు ఏ విధంగానూ ఉపయోగపడలేదన్నారు. ప్రజలను మోసం చేయడానికే ఇళ్ల పట్టాల పేరుతో హడావిడి చేశారు తప్ప, గత పాలకులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రజలందరికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ 6 హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. ఈ దీపావళికి మహిళలకు మూడు సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు సేవలందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకం:ఎమ్మెల్యే బండారు

### - కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి




**కొత్తపేట, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** తెలుగు దేశం పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం,జనసేన,భాజపా పార్టీల కూటమి విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు ,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లతో కలసి సత్యానందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారని గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో ముందుకు సాగి కార్యకర్తలు కూటమికి ఘన విజయాన్ని అందించారని తెలిపారు.అదే స్ఫూర్తితో పనిచేసి తెలుగుదేశం జనసేన,భాజపా కూటమి అభ్యర్థిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో వస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ విజయం కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం అసెంబ్లీ ఎన్నికల్లో అండగా నిలిచిన వారిలో పట్టభద్రులు ఉన్నారని మరలా తమ కోసం ప్రత్యేకంగా వచ్చిన ఈ పట్టభద్రుల ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లా అభ్యర్థికి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతు ఇవ్వాలని సత్యానందరావు కోరారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు,కంతంశెట్టి శ్రీనివాస్,అయినవిల్లి సత్తిబాబు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,గుత్తుల పట్టాభి రామయ్య, మెర్ల గోపాల స్వామి, కంతంశెట్టి చంటి, తోట స్వామి, సూరపారెడ్డి సత్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు.

## అభిజిత్ ఫెర్రోనీ కంపెనీని వెంటనే తెరవాలి




**అచ్యుతాపురం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** గురువారం అచ్యుతాపురం ఎస్.ఈ.జెడ్ లో గల ఫెర్రో అల్లాయిస్ కార్మికులతో సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు మాట్లాడుతూ యాజమాన్యం అక్రమంగా లే ఆఫ్ ప్రకటించిందని, లే ఆఫ్ ప్రకటించే ముందు చట్టపరంగా తీసుకోవాల్సిన అనుమతులు కూడా తీసుకోలేదని, దీనివల్ల 1000 మంది కార్మికులు రోడ్డున పడ్డారని, స్థానిక ఎంఎల్ఏ విద్యుత్ శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చారని, నిబంధనలు పాటించని కంపెనీ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని, కంపెనీ ఉత్పత్తి ప్రారంభించడానికి చర్యలు తీసుకొని కార్మికులని రోడ్డును పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని, ప్రభుత్వ నుండి కోట్లాది రూపాయలు రాయితీలు పొందుతున్న కంపెనీ యజమానులు కంపెనీలు మూసివేసి కార్మికులను రోడ్డున పడేస్తున్నారని, కార్మిక శాఖ అధికారులు 10 రోజులుగా కంపెనీ మూతపడిన స్పందనలేదని, అతి తక్కువ ధరలకు భూములు ఇచ్చిన రైతులు ఈరోజు ఉపాధి లేకుండా రోడ్డును పడ్డారని, కావున తక్షణమే కంపెనీ తెరవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము అభిజిత్ కార్మికులు పాల్గొన్నారు.



### గుత్తుల వాసును పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే బండారు

**మొగల్తూరు, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):**సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి గుత్తుల వాసు ఇటీవల అనారోగ్యానికి గురై రాజమండ్రి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని గురువారం ఇంటికి రాగా నర్సాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు గుత్తుల వాసును పరామర్శించారు. బండారి వెంట కొండేటి శ్రీనివాస్, నడిపూడి కృష్ణ, మోసుగంటి శేఖర్ బాబు, పులపర్తి దత్తు, రెడ్డెం శ్రీను, కొణిదల చిన్ని, కొల్లాటి హరికృష్ణ, కొల్లాటి వెంకటేశ్వర్లు, కర్రీ ధనరాజు, చల్లా నాగరాజు, గాదం తేజ, మాదాసు రాము తదితరులు ఉన్నారు.

## అస్సాగో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** అస్సాగో ఇండస్ట్రీ సమస్య పరిష్కారం కోసం " సమస్య పరిష్కార కమిటీ" ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు. గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్లో పరిశ్రమలు, పర్యావరణ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, గుమ్మళ్ళ దొడ్డి-అస్సాగో ఇథనాయిల్ ఇండస్ట్రీస్ ద్వారా ఉత్పన్నం అయిన సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ సారించి సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ఇందు కోసం సమన్వయ శాఖల అధికారులు, గ్రామస్తులు, అస్సాగో పరిశ్రమ ప్రతినిధులతో కూడి "సమస్య పరిష్కార కమిటీ" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారుల కమిటిలో రెవిన్యూ, పరిశ్రమ లు, పర్యావరణ. తదితర శాఖల అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. కమిటి సభ్యులు పరిశ్రమలో కాలుష్య ప్రభావం, స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు, గ్రామస్తులు పేర్కొన్న అభ్యంతరాలుపై అధ్యయనం చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం అధికారులతో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాజమండ్రీ ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్.బిఎస్.శంకర రావు, ఇండస్ట్రీస్ ప్రమోషనల్ అధికారి ప్రదీప్ కుమార్లు పాల్గొన్నారు.

## తీరంలో మడ అడవులు పెంచేందుకు రైతులు ముందుకు రావాలి

### - ఎంపీడీవో త్రిశూల్ పాణి




**మొగల్తూరు, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):**సముద్ర తీర ప్రాంతంలో మడ అడవులు పెంచేందుకు రైతులు ముందుకు రావాలనే మొగల్తూరు ఎంపీడీవో, మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం ఆఫీసర్ చిటికెల త్రిశూల్ పాణి అన్నారు. గురువారం మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖాళీ ప్రదేశాలలో మడ అడవులు పెంచడం వల్ల గ్రామాలలో మనకు అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పరిచేందుకు అనేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల ఆర్థిక అభివృద్ధికి గ్రామాలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా అనేక అభివృద్ధి పనులు అమలు చేసేందుకు సంసిద్ధతగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా అమలుపరిచే ఎన్ఆర్ఈజీఎస్ ప్రణాళిక పనులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామాలలో జరుపుకునే అనేక పనులు గుర్తించడం జరిగిందని వాటిని సిబ్బంది వేగంగా అమలుపరిచేందుకు కృషి చేస్తారని తెలిపారు, గ్రామ పెద్దలు రైతులు ప్రజలు అందరూ కలిసికట్టుగా పనులు ముందుకు సాగేందుకు సహకారం అందించాలని కోరారు. గ్రామాలలో రైతులు మునగ చెట్లు పెంపకం వల్ల అనేక లాభాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో మొగల్తూరు మండల ఏపీవో, మరియు టెక్నికల్ అసిస్టెంట్ జవాది వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్లు మేళం సోమసత్య రంగనాథన్ (బన్ను), తిరుమనీ నరసింహమూర్తి, ఎంపీటీసీ అండ్ రాజు సరాబంది, టిడిపి నాయకులు సత్తినేని సర్వేశ్వరరావు, మేడం అశోక పతి, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమని వీర వెంకట వెంకటేశ్వరరావు, ఆరో వాట్స్ సభ్యుడు బల్ల వెంకట సత్యనారాయణ, 12 వార్డు సభ్యుడు సవరపు ఆంజనేయులు, 13వ వార్డు సభ్యుడు అందే జగదీష్, గ్రామపంచాయతీ జనసేన పార్టీ ఇంచార్జ్ వనమాల శ్రీనివాస్, అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరబుపాలెం గ్రామ కార్యదర్శి ఉన్నట్లా లేనట్లా?

**మునగపాక, అక్టోబర్ 24, (ఆంధ్రపత్రిక):** మండలంలో అరబుపాలెం పంచాయతీలో కార్యదర్శి ఉన్నారా లేరా అని ఎంపీటీసీ బొడ్డేఢ హైమా బుజ్జి ప్రశ్నిస్తున్నారు. గతంలో కె.టి.రమణ కార్యదర్శిగా ఉండేవారు. ఆయన ఇటీవల బదిలీపై నాగవరం వెళ్ళిపోయారు. దీనితో అరబుపాలెం పంచాయతీకి పద్మావతి అనే మహిళను నియమించారు. ఇటీవలే ఆమె పంచాయతీలో కార్యదర్శిగా విధులలో చేరారు. విధులలో చేరి పది రోజులు అవుతున్నప్పటకి పంచాయతీకి రావటం లేదని, ఫోన్ చేసిన అందుబాటులో లేరని ఎంపీటీసీ ఆరోపించారు. మండల పరిషత్ కార్యాలయంలో అడిగినప్పటకి తమకి కూడా ఎటువంటి సమాచారం లేదని బదులు ఇస్తున్నారని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి అందుబాటులో లేక పోవటంతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని తక్షణమే కార్యదర్శి అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

### ఫేక్ సమాచారం పట్ల ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై వాసు



**మొగల్తూరు,అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండల ప్రజలు ఫేకు సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.వాసు ఒక ప్రకటనలో గురువారం కోరారు. గుర్తు తెలియని నెంబరు నుండి మొగల్తూరు ప్రజలకు ఫోన్ చేసి నేను మొగల్తూరు ఏఎస్ఐని మాట్లాడు తున్నాను అని చెప్పి ప్రజల వద్ద నుండి డబ్బులు అడిగి ఆ డబ్బులను ఫోన్ పే చేయమని అంటున్నారని తెలిపారు. ఈ సంఘటనపై విచారణ చేయగా ఆ సమాచారం పేకు సమాచారముగా గుర్తించినట్లు తెలిపారు. మొగల్తూరు మండల ప్రజలందరూ ఫేక్ సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

### నేటి నుండి మండలంలో

## పశుగణన ప్రారంభం



**మొగల్తూరు అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** 21వ అఖిల భారత పశుగణన సర్వే కార్యక్రమం ఈనెల 25వ తేదీ శుక్రవారం నుండి ఫిబ్రవరి 28 2025 వరకు మొగల్తూరు మండలంలో నిర్వహించినట్లు మొగల్తూరు మండల పశుసంవర్ధన శాఖ అధికారిణి డాక్టర్ గొట్టుముక్కల నీలిమ ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మొగల్తూరు మండలంలో గల ఆరు రెవెన్యూ గ్రామాలలో ఆరు ఏన్యూమరేటర్లు ఇంటింటా తిరిగి సర్వే నిర్వహిస్తారని ఆమె తెలిపారు. సర్వే సేకరణకు వచ్చే ఎన్యుమరేటర్ లకు పశువులు గల రైతులు, పశువుల యజమానులు సమగ్ర సమాచారం అందించి సర్వే విజయవంతం చేసేందుకు సహకరించవలసినదిగా ఆమె కోరారు.

### వాడ్రాపల్లిలో గౌరి పరమేశ్వరుల

## విగ్రహం ఏర్పాటు



**మునగపాక, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో బుదవారం రాత్రి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గౌరి యూత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలనీ తీసుకొని వచ్చి గౌరీ పరమేశ్వరుల ఆలయంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

# 26న టెంపుల్ టూరిజం ప్రారంభం

### రాజమండ్రిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం...

### - రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,అక్టోబర్ 24(ఆంధ్రపత్రిక):**నా సంకల్పం గొప్పది... అందుకే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నాలుగున్నర నెలల్లోనే అమలుకు నోచుకుంటున్నాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు రాజమండ్రి నగర ప్రజలకు ఐదు హామీలు ఇచ్చాను. గెలిపించిన ప్రజల కోసం నాలుగున్నర నెలల్లోనే అవి అమలుకు నోచుకుంటున్నాయని అన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు వారిని పోలీసులు పూర్తిగా నియంత్రించారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, షీ టీం మళ్ళీ పునః ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాజమండ్రిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇటీవల సౌత్ ఇండియా బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ ఘనంగా నిర్వహించామని చెప్పారు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి టెండర్లు సిద్ధం చేశామని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన పుట్టినరోజైన 26 వ తేదీన తన సొంత ఖర్చుతో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు.అదేరోజున యువతకు మరో తీపి కబురు చెబుతానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. 26వ తేదీన రాజమండ్రి సరస్వతి ఘాట్ నుంచి పర్యాటక పుణ్యక్షేత్రాల దర్శనం బస్సు ప్రారంభిస్తున్నామని, కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, ద్రాక్షారామం మీదుగా వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఈ టూర్ ఉంటుందని వివరించారు. పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సహకారంతో ఇది ప్రారంభిస్తున్నామని, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరిక మేరకు కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కూడా ఈ టూరిజం ప్యాకేజీలో ఉందన్నారు. ప్రతి శని ఆదివారాల్లో ఈ పర్యాటక పుణ్యక్షేత్రాల టూర్ ఉంటుందనిచెప్పారు. ఆరోగ్యకర రాజమహేంద్రవరం కోసం చర్యలు చేపట్టామని,నల్లా చానల్ రెండో వెంట్ ఓపెన్ చేశామని, ఎ.బి.నాగేశ్వరరావు పార్కును ప్రక్షాళన చేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు.కాలువల్లో పూడిక తీయించే పనులను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ పనులన్ని చకచకా జరుగుతున్నాయన్నారు. తాను ఎన్నికల ముందు డిక్లరేషన్ ప్రకటిస్తే విమర్శించిన వైసీపీ నాయకుల నోళ్ళు మూతపడేలా హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. 26న అనేక మంచి కార్యక్రమాలు అమలవు తున్నాయి. ఆ రోజున టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమ వుతోంది. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల బీమా అమలవుతుంది. ఇది కార్యకర్తలకు ధీమా కలిగిస్తుందని నాయకులు దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఏవియేషన్ మినిస్ట్రీకి సంబంధించి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో కలిసి మరో తీపికబురు చెబుతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. తాను ఇసుక, మద్యం వ్యాపారాలకు దూరంగా ఉన్నానని మాజీ ఎంపీ భరత్ ఆరోపణలు అర్థం పర్థం లేనివని మండిపడ్డారు.ఎన్నికల్లో చిత్తుగా ఓడిరచినా జగన్, భరత్ లాంటి వారిలో ఎలాంటి మార్పులేదని విమర్శించారు. భరత్ నగరంలో ఉంటున్నాడా అని ప్రశ్నించారు. నగరంలో ఫుట్ పాత్ వ్యాపారుల పొట్ట కొట్టకుండా రోడ్ల వెడల్పు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. మాజీ ఎంపీ భరత్ మాదిరి కమీషన్లు తీసుకునే అలవాటు తనకు లేదని, తన ఆఫీసులో అలాంటి సమావేశాలు జరగవని చెప్పారు. మోరంపూడి ఫ్లైఓవర్ కాంట్రాక్టరును భరత్ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకీ రామయ్య, కోశాధికారి శెట్టి జగదీష్, ఉమా మార్కండేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు మాటూరి రంగారావు, కడలి రామకృష్ణ, 11వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్, ఆర్యాపురం బ్యాంకు వైస్ చైర్మన్ పోలాకి పరమేష్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఆర్ఎం విద్యార్థులకు సీఎం ప్రశంసలు




## - రూ.50 వేల నగదు బహుమతి అందజేత

**అమరావతి, అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఎస్ఆర్ఎం ఇంజినీ రింగ్ విద్యార్థులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ డ్రోన్ కార్పొ రేషన్, కేంద్ర పౌర విమానయాన శాఖలు సంయు క్తంగా సోమ, మంగళవారాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్రోన్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్ఆర్ఎం విద్యార్థులు ప్రదర్శించిన డ్రోన్ టెక్నాలజీ ఎగ్జిబిషన్ను తిలకించి ప్రశం సలు కురిపించారు. మల్టీ స్పెక్ట్రల్ ఇమేజింగ్, మెషీన్ లెర్నింగ్, డ్రోన్ టెక్నాలజీలను అనుసంధానం చేసి సరస్సులు, నదుల్లోని నీటి నాణ్యత ను గుర్తించే శాస్త్ర సాంకేతి కతను విద్యార్థులు తయారు చేసి డ్రోన్ సమ్మిట్ ప్రదర్శనలో ఉంచా రు. ఈ ప్రాజెక్టు వివరాలను తెల్సుకున్న ముఖ్యమంత్రి విద్యార్థులు నిత్య, సుమయఅఫ్రీన్, హితేశ్వరరాజులను అభినందించారు. రూ.50 వేల నగదు బహు మతిని కూడా అందజేశారు. ఈ కార్య క్రమంలో యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రణవ్ పెద్దింటి, డాక్టర్ హరీష్‌లు ఈ ప్రాజెక్టుకు మెంటార్లుగా వ్యవహరించారు. యూని వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ మనోజ్ కుమార్ అరోరా, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రవితే జలు విద్యార్థులను అభినందించారు.



ఢిల్లీలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి...



వెలగపూడిలోని సెక్రటేరియట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి కొత్తగా ఆమోదించబడిన అమరావతి రైల్వే లైన్ గురించి చర్చించిన విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్...

# జగన్ ఆస్తుల వ్యవహారంపై సీఎం చంద్రబాబు మండిపాటు



- ఇన్ని లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి.
- విలువలు లేని వారు సమాజానికి చేటు

**అమరావతి, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరోసారి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. తండ్రి సంపాదించిన ఆస్తి ఆయన భార్యకు రాదా అని ప్రశ్నించారు. 2004లో జగన్ ఆదాయం ఎంత.. ఇవన్నీ ఎక్కడినుంచి వచ్చాయి ఈ లక్షల కోట్లు అని నిలదీశారు. ఇలాంటి వారితో రాజకీయం చేయలంటే సిగ్గుగా ఉందని విమర్శించారు. వంకర రాజకీయాలు, చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. విలువలు లేని మను షులు సమాజానికి చేటని విమర్శలు చేశారు. ప్రభుత్వంలో ఉండగా ఎప్పుడైనా ఇచ్చారా ప్రజలను ఆదుకున్నారా అని అడిగారు. ఇప్పుడేమో రూ.10లక్షలు ఇచ్చే శక్తి ఇప్పుడు వచ్చిందా అని ప్రశ్నిం చారు. జగన్ దగ్గర ఉన్న డబ్బు ప్రజలకు ఇవ్వాలని.. అలా అయినా అవినీతి డబ్బు ప్రజలకు చేరుతుందనిఅన్నారు.

ఐదేళ్లు ఇంట్లో నుంచి తనను బయటకు రానివ్వలేదని మండిపడ్డారు. విలువలు లేని రాజకీ యం చేసి అందులో హీరోయిజం చేయాలను కుంటే ఇక కలేనని విమర్శించారు..ఆస్తిలో వాటా ఇవ్వనంటూ తల్లి, చెల్లిని జగన్ రోడ్డుపైకి లాగారు. మమ్మల్ని నిందిస్తూ జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ లాంటి వ్యక్తులతో రాజకీయాలు చేస్తాన నుకోలే దు. ఆస్తిలో వాటా ఇవ్వాలంటే జగన్‌ను విమర్శించకూడదని షరతు పెట్టారు.

వైకాపాలో ఉన్నామని చెప్పుకొనేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గుపడుతు న్నారు. జగన్ ప్రభుత్వం దాచిపెట్టిన చీకటి జీవోలపై విచారణ జరిపిస్తాం. చీకటి జీవోల్లోని అక్రమాలు నిగ్గుతేల్చి గత తప్పిదాలు సరిదిద్దుతాం' అని సీఎం తెలిపారు.



# అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ఏపీకి పెద్ద బూస్ట్

- వీలైనంత తొందరగా అమరావతి రైల్వే ప్రాజెక్ట్ పూర్తి చేయాలి
- అర్థ శతాబ్దం విలువైన సమయం వృథా అయింది
- డిప్యూటీ సీఎం పవన్

**విజయవాడ, అక్టోబరు 24 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రైల్వే ప్రాజెక్ట్‌కి కేంద్ర కేబినెట్ ఇవాళ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాజాగా డిప్యూ టీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అనురా వతి రైల్వే ప్రాజెక్ట్ ఏపీకి పెద్ద బూస్ట్, వీలైనంత త్వరగా అనుధానతి రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయాలి. ఇది రాజధాని అమరావతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో ప్రధాని మోడీ అమరావతి శంకుస్థాపనకు వచ్చారు. కానీ కొంతమంది వలన అర్ధ శతాబ్దం విలువైన సమయం వృధా అయిందని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి రైల్వే లైన్‌కి కేబినెట్ అమోదం తెలిపింది. గంటూరు జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త రైల్వే లైన్ వేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని కోసం 57 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. అదేవిధంగా రూ.2,245 కోట్లు వి దుదలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా కృష్ణానదిపై 3.2కిలోమీటర్ల మేర రైల్వే బ్రిడ్జిను నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది.



# దీపావళికి 2వేల ప్రత్యేక రైళ్లు

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24:** దీపావళి, ఛట్‌పూజ పండుగల సందర్భంగా 2వేల ప్రత్యేక రైళ్లను నడి పించనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్ల డించారు. ఈ నిర్ణయంతో రెండులక్షల మంది ప్ర యాణికులకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రధా ని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశంలో కేంద్రమంత్రి వెల్లడించారు.

# జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు!



**విజయవాడ,అక్టోబరు 24(ఆంధ్రపత్రిక):** జర్నలిస్టులకి త్వరలోనే ఇంటి స్థలాలు ఇస్తాం.... గతంలో తమ ప్రభుత్వం కొన్ని పాలసీలు తీసుకువచ్చింది వాటిపై మరోసారి సమీక్ష చేసి త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణాన్ని కూడా చేయూతనిస్తాం.. తనను కలిసిన జర్నలిస్టులతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకి 50% ఫీజు రాయితీ కూడా ఇవ్వాలని తను ఇప్పటికే జిల్లా అధికారులకి మౌలికమైన ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఎక్కడైనా ఇవ్వకపోతే తన దృష్టికి తీసుకురావాలన్న నారా లోకేష్ అన్నారు.

# ఆనాడు లేని ప్రేమ ఇప్పుడే ఎందుకు?

## గుర్ల డయేరియాపై విచారణ జరుగుతోంది: అనిత




**విజయనగరం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** గుర్ల డయేరియా పరిస్థితిపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. మరణాలపై విచారణ సాగుతోందని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కి సడన్‌గా ప్రజల మీద ప్రేమ పుట్టడం ఆశ్చర్యకరమని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చాలా మంది డయేరియాతో చనిపోయిన జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఒక్కరిని కూడా ఎందుకు పరిమర్శించలేదు? ఎందుకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు? అని హోంమంత్రి అనిత ప్రశ్నించా రు. డయేరియా ప్రబలిన దగ్గర నుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. డయేరియా ప్రబలైన తర్వాత మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. వారు ఎలా చనిపోయారనే విషయంపై విచారణ జరుగుతుందని తెలిపారు. బోర్లలో బ్యాక్టీరియా ఉన్నందున ట్యాంక్‌ల ద్వారా వాటర్ సరఫరా చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలతో గత మూడు రోజులనుంచి కొత్త కేసులు నమోదు కాలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకుల తీరుతో అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం వహించారని హోంమంత్రి అనిత మండిపడ్డారు. వాటర్ పైప్ లైన్‌లు మురుగు నీటి కాలువల్లో ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త మీద మాత్రం పన్ను వేసింది కానీ చెత్త ఎత్తలేదని విమర్శించారు. జగన్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హూద్ హుద్ నుంచి చూస్తున్నామని? కానీ ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని బోర్‌వేల్స్, అన్ని వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. గత ఐదేళ్లలో ఒక్క వాటర్ ట్యాంక్‌లో కూడా క్లోరినేషన్ జరగలేదని హోంమంత్రి అనిత చెప్పారు. గ్రామ పంచాయతీల నిధులు కూడా జగన్ దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి సింపతీ క్రియేట్ చేయడం జగన్‌కి అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఆడపిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలన్నదే జగన్ ఆలోచన అని విమర్శించారు.





# కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు అధ్వానం

- గుర్ల డయేరియా మరణాలను కప్పిపుచ్చారు
- గ్రామాల్లో ఆనాటి పరిస్థితులు ఇప్పుడు కానరావడం లేదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ జగన్

**విజయనగరం, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గురు వారం విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించారు. డయేరియా బాధితులను పరామర్శించారు. గతంలో వైసీపీ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చి గ్రామాలను సస్యశ్యామలంగా తీర్చదిద్దామని.. ఈ రోజున పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఒకసారి గమనించాలని జగన్ అన్నారు. ఆ రోజు ఏ గ్రామా నికి వెళ్లినా సచివాలయాలు కనిపించేవని, వివిధ శాఖలకు సంబంధించి పనులు చేయించామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ స్వరాజ్యం కనిపించేదన్నారు. గుర్ల గ్రామంలో డయేరితో 14 మంది చనిపోయారన్న వాస్తవాన్ని కూడా ఈ ప్రభుత్వం అంగీకరించలేని పరిస్థితిలో ఉందని, కూటమి ప్రభుత్వంలో పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని జగన్ విమర్శించారు. తన తల్లి, చెల్లి ఫోటోలు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రతి ఇంట్లో కుటుంబ కలహాలు ఉంటాయని జగన్ అన్నారు. గ్రామ స్వరాజ్యం ఎంత పతనమైందో గుర్లను చూస్తే అర్థమవుతుందని, మృతుల సంఖ్యను కూడా దాచిపెడుతు న్నారని ఆరోపించారు. గుర్ల మండలంలో డయేరియాతో మొత్తం 14 మంది మృతి చెందారన్నారు. ఒక్కొ క్క కుటుంబానికి వైసీపీ తరఫున రెండు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వైసీపీ ప్రభు త్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవటానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని జగన్ ఆరోపించారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్, అథ్లెటిక్ క్రీడాకారుడు శ్రీనివాసరావు




**విజయవాడ, అక్టోబర్ 24 (ఆంధ్రపత్రిక):** కాకినాడ జిల్లాకు చెందిన క్రీడాకారుడు మంద పల్లి శ్రీనివాసరావు పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్, అథ్లెటిక్ పోటీలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 75 పతకాలు సాధించా రు. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడ క్యాం పు కార్యాలయంలో కలిసి సమస్యను విన్నవిం చారు. తను గత 24 సంవత్స రాలుగా ఆర్టీసీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నానని, కాగా తాను పోటీలలో పాల్గొన్నందుకు తనకు రావల సిన ప్రమోషన్స్, జీతాలు నిలిపివేస్తున్నారని మంత్రికి విన్నవించారు. ప్రభుత్వం సహాయం చేసి క్రీడల్లో రాణించడానికి చేయూత అందించాలని మంత్రిని కోరా రు. స్థానికంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు జిమ్ ఏర్పాటు చేయడానికి తగిన తోడ్పాటు అందివ్వాలని క్రీడా శాఖ మంత్రిని శ్రీనివాస్ కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి శ్రీనివాస్ కు తగిన సహకారం చేస్తామని తెలిపారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com